



# విజయభాను




విశాఖపట్నం, గురువారం 26-09-2019 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 15 పేజీలు : 8 వెల : 1 రూపాయి



'స్వచ్ఛ భారత్'కు బిల్‌గేట్స్ ఫౌండేషన్ అవార్డు అందుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ

### మెరుగైన సమాజానికి స్ఫూర్తివంతం

# గాంధీ సిద్ధాంతం

**గాంధీపై ఐరాసలో మోదీ ప్రసంగం**

*'కృషి లేని సంపద, 'స్పృహ లేని ఆనందం,*
*'గుణం' లేని జ్ఞానం, 'విలువల్లేని వ్యాపారం',*
*'మానవత్వం లేని శాస్త్రవిజ్ఞానం,*
*'త్యాగం లేని మతం'*
*వీటిపట్ల జాగ్రత్తగా ఉండాలి*
**-- మహాత్మాగాంధీ**

వార్త 2వ పేజీలో..

### నవ్వుల రేడు ఇక లేడు

# వేణు మాధవ్ కన్నుమూత

- కాలేయ, కిడ్నీ సంబంధ వ్యాధులే కారణం
- యశోదాలో చికిత్స పొందుతూ మృతి
- మిమిక్రీ కళాకారుడిగా కెరీర్ ప్రారంభం
- 600 చిత్రాలకు పైగా నటించారు
- ఉత్తమ హాస్యనటుడిగా నంది అవార్డు
- సినీరంగానికి తీరని లోటు



సికింద్రాబాద్ః ప్రముఖ కమెడీయన్ వేణు మాధవ్(50) బుధవారం మధ్యాహ్నం 12.21 నిమిషాలకు కన్నుమూశారు. సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు కిడ్నీ సమస్యలు కూడా రావడంతో కుటుంబ సభ్యులు ఇటీవలే ఆస్పత్రిలో చేర్పించారు.

వేణుమాధవ్‌కు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని ప్రముఖులు ప్రార్థించారు. కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మిమిక్రీ కళాకారుడిగా కెరీర్ ప్రారంభించిన వేణు మాధవ్ ఆ తర్వాత కమెడీయన్‌గా రాణించారు. ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వం వహించిన సంప్రదాయం చిత్రంతో ఆయన ఆరంగేట్రం చేశారు.

తెలుగు చిత్రసీమలో కమెడియన్‌గా తనదైన ముద్ర వేశారు వేణుమాధవ్. టాలీవుడ్‌లో 600లకు పైగా చిత్రాల్లో ఆయన నటించారు. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కిన తొలి ప్రేమ చిత్రం ఆయనకి మంచి గుర్తింపు తెచ్చింది. ఆ తర్వాత ఎన్నో చిత్రాలలో కామెడీతో అలరించాడు వేణు మాధవ్. వేణు మాధవ్ స్వస్థలం నల్లొండ. పెరిగింది కోదాడ. ఒకటో తరగతి నుంచి డిగ్రీ దాకా మొత్తం తెలుగు మీడియం లోనే చదివాడు.

నాలుగో తరగతి నుంచే మిమిక్రీ చెయ్యడం ప్రారంభించాడు. అమితాబ్ బచ్చన్,

తరువాయి 7లో..

### ప్రభుత్వ పథకాలకు

# తోడ్పాటునందించాలి

- బ్యాంకర్లు ఏం కోరినా చేసేందుకు సిద్ధం
- విప్లవాత్మక విధానాలతో పయనిస్తున్నాం
- సమస్యలుంటే ప్రభుత్వం స్పందిస్తుంది
- 208వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



అమరావతి: రైతులకు, డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీ కింద ఇవ్వాల్సిన డబ్బును ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో బ్యాంకర్లు ఏం కోరినా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇచ్చిన హామీలు,

తరువాయి 2లో..

## ఏపీకి అయిదు నేషనల్ వాటర్ మిషన్ అవార్డులు




న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అయిదు నేషనల్ వాటర్ మిషన్ అవార్డులు దక్కాయి. జల వనరుల నిర్వహణలో ఉత్తమ పనితీరుకు గాను ఈ అవార్డులు అందాయి. ఏపీ నీటి పారుదల శాఖ కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఈ అవార్డులు అందుకోనున్నారు.

వీటిలో ఆంధ్రప్రదేశ్ నీటి నిర్వహణ సమాచార వ్యవస్థ ప్రాజెక్టుకు మొదటి బహుమతి, నదీ పరివాహక ప్రాతాల్లో సమీకృత నీటి నిర్వాహణ వ్యవస్థ మొదటి బహుమతి లభించింది. అసెస్మెంట్ ఆఫ్ క్లైమేట్ చేంజ్ ఆన్ వాటర్ రిసోర్స్ అంశంలో రెండవ స్థానం, సూక్ష్మ నీటి పారుదలలో ఏపీ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు వాటర్ మిషన్ అవార్డు లభించింది. అదే విధంగా అత్యుత్తమ నీటి నిర్వహణలో పరిశ్రమల శాఖకు నేషనల్ వాటర్ మిషన్ అవార్డు అందింది.




## కేంద్ర మంత్రికి విభజన హామీలు వివరించా

**పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి**



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అందాల్సిన సహకారంపై కేంద్ర ఓడరేవుల శాఖ మంత్రి మాన్‌సుఖ్ మాండవియాను బుధవారం ఏపీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. విభజన హామీలను కేంద్రమంత్రికి వివరించారు. అనంతరం గౌతమ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దుగరాజపట్నం పోర్టును జాతీయ పోర్టుగా గుర్తించి ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ కొన్ని కారణాల దృష్ట్యా ముందుకు సాగలేదని మంత్రికి తెలిపినట్లు వెల్లడించారు. కాగా ప్రత్యామ్నాయంగా వేరే ప్రాంతాలను చూపించాలని కేంద్రం కోరిందని తెలిపారు. దీంతో రామాయపట్నం, మచిలీపట్నం వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. బకింగ్ హామ్ కెనాల్‌లో జల రవాణా విషయాన్ని మంత్రి ద ృష్టికి తీసుకెళ్లినట్టు గౌతమ్ రెడ్డి తెలిపారు.

## ఆర్టీసీ ఎండీ సురేంద్ర బాబు బదిలీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) ఎండీ సురేంద్రబాబు బదిలీ అయ్యారు. ఆయన డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు అందాయి. కాగా రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుకు ఆర్టీసీ ఎండీగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### చేనేత జౌళి శాఖ కార్యదర్శి శ్రీనివాస శ్రీనరేష్ బదిలీ

అలాగే చేనేత, జౌళి శాఖ కార్యదర్శి శ్రీనివాస శ్రీనరేష్ కూడా బదిలీ అయ్యారు. ఆయన సాధారణ పరిపాలన శాఖు రిపోర్టు చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి జె.మురళికీ చేనేత, జౌళి శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది.



## పిఎంసి ఎన్నికల్లో ఉపాధ్యాయుడి తీరుపై ఫిర్యాదు

రోలుగుంట : విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ఎన్నికల సమాచారం ఇవ్వకుండా పాత కమిటీ వారిని బలపరిచే వారికి మాత్రమే సమాచారం ఇచ్చి వారికి అనుకూలంగా పని చేశారని ఎం.పెదపేట ఎంపిపి పాఠశాల హెచ్ఎం ప్రకాష్‌పై పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖాధికారి ఎం.కిరణ్మ యికి ఫిర్యాదు చేశారు. సోమవారం జరిగిన పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి ఎంకె.పట్నం పంచాయతీ శివారు ఎం.పెదపేట ఎంపిపి పాఠశాల హెచ్ఎం ప్రకాష్ అందరికీ సమాచారం ఇవ్వకుడానే ఎన్నికల తతంగం పూర్తి చేసి పాత వ్యక్తినే మరొకసారి చైర్మన్‌గా ప్రకటించారని ఆరోపించారు. తీర్మానంపై సంతకాలు చేయమని బలవంతం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ హెచ్ఎంపై చర్యలు తీసుకొని మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఫిర్యాదులో కోరారు.

## వల్లంపేట పంచాయతీలో విరజిమ్ముతున్న ఎల్ఇడి లైట్లు



నాతవరం : మండలంలో వల్లంపేట పంచాయతీతో పాటు శివారు గ్రామాలైన ఊటమళ్ల, తాళ్లపాలెం, సివాలుమిల్లు గ్రామాలు ఎల్ఇడి వెలుగులు విరజిమ్ముతున్నాయి. మండలంలో ఏ పంచాయతీలో లేని విధంగా పంచాయతీ కార్యదర్శి ఎం.లోవరాజు కృషితో వీటిని ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నదుల పరిరక్షణతోనే మానవ మనుగడ

యలమంచిలి రూరల్ : నదుల పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమౌతుందని మర్రిబంద ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వినోద్‌కుమార్ అన్నారు. ప్రపంచ నదుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నదులను పరిరక్షించుకునేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిడ్ డే మీల్స్ వర్కర్స్ జీతాలు చెల్లించాలి

-సీఐటియు జిల్లా కార్యదర్శి శంకర్‌రావు డిమాండ్



మద్యాహ్న బోజనపథకం నిర్వాహకుల జీతాలు విడుదల చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

అనంతగిరి : అరకులయ నియోజకవర్గం, హుకుంపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మిడ్ డే మీల్స్ వర్కర్స్ 7నెలల జీతాలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలి సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.శంకర్రావు, వర్కర్స్ డిమాండ్ చేశారు. 7 నెలల పాటు జీతాలు, 6 నెల బకాయిలు విడుదల కాకపోవటంతో కార్మికుల కుటుంబాలు దిక్కుతోచని విదంగా తయార య్యింది. అప్పులు చేసి వంటలు చేస్తే, బిల్లులు ఇవ్వక కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని అన్నారు. వెంటనే జీతాలు, బిల్లుల బకాయిలు చెల్లింపుతో పాటు ఇన్సూరెన్స్ కల్పించాలని, ఇస్కాన్, అక్షయ పాత్ర ఎన్‌జీవో సంస్థలకు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. మండల కేంద్రం నుండి మండల విద్యాశాఖ అధికారి ఆఫీస్ వరకు ర్యాలీలో నాయకులు, మిడ్ డే మీల్స్ వర్కర్స్ పాల్గొని మండల విద్యాశాఖ అధికారి ఎస్.రామచంద్రారావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు కొండలరావు, లక్ష్మణ్ రావు, కృష్ణ మూర్తి, మిడ్ డే మీల్స్ వర్కర్స్ చిట్టమ్మ, సాగరి, కృష్ణారావు, సోమరన్న, ముక్తమ్మ, కె.మొత్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతును ఆదుకునేందుకే రైతు భరోసా

మాకవరపాలెం : రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తుందని మండల వ్యవసాయాధికారి సిహెచ్.చిరంజీవి అన్నారు. బుధవారం మండలంలోని తూటిపాల, తాడపాల, బూరుగుపాలెం, పాపయ్యపాలెం గ్రామాల్లో రైతు భరోసాకు లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సభల్లో అధికారుల వద్ద ఉన్న జాబితాలను చదివి వినిపించారు. ఈ పథకం సన్నచిన్న కారు రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ సంఘ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

నర్సీపట్నం : ఈ నెల 29న విశాఖపట్నంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహాసభలను విజయవంతం చేయాలని ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు రామకాసు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభల్లో అనేక సమస్యలు చర్చిస్తామన్నారు. వీఆర్వోల పదోన్నతుల్లో జరుగుతున్న అన్యాయాన్ని మహాసభలో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతుందన్నారు. డివిజన్‌లోని వీఆర్వోలు అందరూ హాజరు కావాలని కోరారు.

## జిల్లా స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక



బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

నర్సీపట్నం : ఈ నెల 26, 27 తేదీల్లో విశాఖపట్నం పోర్టు స్టేడియంలో జరగనున్న జిల్లా స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలకు నర్సీపట్నం జెడ్పీ బాలికల హైస్కూల్‌కు చెందిన ఎనిమిది విద్యార్థినులు ఎంపికయ్యారు. వీరు అండర్ 14, 17 విభాగంలో పోటీల్లో పాల్గొననున్నారు. వీరు ఈ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధిస్తే వచ్చే నెల విజయవాడలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈసందర్భంగా వీరిని పిడి అచ్చియ్యమ్మ, ప్రిన్సిపాల్ పి.నాగమణి అభినందించారు. వీరు ప్రస్తుతం కెవికె బాక్సింగ్‌లో శిక్షణ పొందుతున్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ

రావికమతం : రావికమతం మంలం మరుపాక లోని ఏపి మోడల్ జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో, చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. మరుపాక ఏపి మోడల్ జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ ఇంటర్ విద్యార్థినులు ఆర్.కల్యాణి, టి.విజయ అండర్- 19 బాలికల విభాగంలో ఖోఖోలోనూ, బాలుర విభాగంగా ఎం.కుమారస్వామి చెస్ పోటీలోనూ చక్కని ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి విజేతలుగా నిలిచారు.

ఈ ముగ్గురు రాష్ట్ర స్థాయిలో వచ్చే నెల 3, 4, 5, 6 తేదీల్లో చిత్తూరు, తూర్పు గోదా వరి జిల్లాల్లో జరిగే క్రీడా పోటీల్లో పాల్గంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.నరేష్, ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.కృష్ణవేణి తెలిపారు.

## వర్షంతో రైతుల హర్షం

మాకవరపాలెం : భారీ వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఇటీవల సరైన వర్షాలు లేకపోవడంతో వరినాట్లతో పాటు నువ్వు, ఇతర కూర గాయ పంటలు, సరుగుడు, చెరకు పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తుం డటంతో రైతులంతా ఊపిరి పీల్చు కున్నారు. ఎండు దశలో ఉన్న పంట లకు మేలు చేసిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మాకవరపాలెం కురుస్తున్న వర్షం

## మెరుగైన సమాజానికి స్ఫూర్తివంతం గాంధీ సిద్ధాంతం

### గాంధీపై ఐరాసలో మోదీ ప్రసంగం

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అత్యంత ప్రతిష్టాత్మకమైన గోల్‌కీపర్స్ గ్లోబల్ గోల్స్ అవార్డు వరించింది. 'స్వచ్ఛ భారత్ మిషన్' ప్రారంభించినందుకు గాను మిలిందా గేట్స్ ఫౌండేషన్ మోదీకి ఈ అవార్డు ప్రదానం చేసింది. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ చేతుల మీదుగా మోదీ ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'గాంధీ జీ స్వచ్ఛత కల ఈ అవార్డుతో నెరవేరిందని భావిస్తున్నాను. మహాత్ముడి 150వ జయంతి జరుపుకోబోతున్న ఏడాదే నేను ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఇది నా ఒక్కడికే వచ్చిన అవార్డు కాదు. ఇది నా దేశ ప్రజలందరిది. 130 కోట్ల మంది ప్రజలు ఓ ప్రతిజ్ఞ చేశారంటే.. అది తప్పక నెరవేరుతుంది. ఈ కార్యక్రమం ప్రారంభమైన తర్వాత 3 లక్షల మంది ప్రజలను రోగాల బారి నుంచి కాపాడగల్గినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. గతంలో పాఠశాలల్లో టాయిలెట్లు లేకపోవడం వల్ల మన కుమార్తెలు చదువు మధ్యలోనే ఆపేసి.. ఇంటికి పరిమితమయ్యేవారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చింది' అన్నారు మోదీ.

స్వచ్ఛ సర్వేక్షన్ వల్ల భారతదేశ రాష్ట్రాలు ఇప్పుడు పరిశుభ్రతలో ఉన్నత ర్యాంకు కోసం ఒకదానితో ఒకటి పోటీ పడటం తనకు సంతోషాన్ని కల్గిస్తుందన్నారు మోదీ. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా గాంధీ కలలు కన్నా పరిశుభ్ర భారత్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. మహాత్మా గాంధీకి నివాళిగా ప్రధాని మోదీ 2014 అక్టోబర్‌లో స్వచ్ఛ భారత్ మిషన్‌ను ప్రారంభించారు. ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ ద్వారా పరిసరాలను శుభ్రంగా ఉంచడం, గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చడం దీని ప్రధాన లక్ష్యం.

జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని ఐక్యరాజ్య సమితిలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు ఘన నివాళులర్పించారు. 'సమకాలీన ప్రపంచంలో గాంధీ సిద్ధాంతాల ఔచిత్యం' ఇతివృత్తంతో జరిగిన కార్యక్రమంలో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా గాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని ఐరాస రూపొందించిన ప్రత్యేక స్టాంపును దేశాధినేతల సమక్షంలో ప్రధాని ఆవిష్కరించారు. గాంధీపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినందుకు ఐరాసకు ధన్యవాదాలు తెలిపారు .

గాంధీ భారతీయుడైనప్పటికీ.. ఆయన సిద్ధాంతాలు భారతకు మాత్రమే పరిమితం కాలేదు. ఇక్కడ జరుగుతున్న ఈ వేడుకే అందుకు నిదర్శనం. గాంధీతో పరిచయం లేని వారు సైతం ఆయన జీవితంతో ప్రభావితం అయ్యారు. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ లేదా నెల్సన్ మండేలా.. ఇలా ఎవరైనా కావచ్చు వారి ఆలోచనలన్నీ గాంధీ జీవితం, ఆయన ఆశయాలతో ప్రభావితం అయ్యాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ నిజమైన సత్తా ఏమిటో గాంధీ ఆనాడే చెప్పారు. ప్రజలు పాలకులపై కాకుండా తమపై తాము ఎలా ఆధారపడాలో గాంధీ మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా సమాజం ఎలా ముందుకు వెళ్లాలో పథనిర్దేశం చేశారు. ఈ విధానాలే నేడు భారత్ ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు పరిష్కారం చూపుతోంది. ప్రజల అంతర్గత శక్తిని మేల్కొలిపి, మార్పు తీసుకురావడానికి గాంధీ ప్రయత్నించారు అని మోదీ వివరించారు.

ఇతరుల్ని ఎలా ఆకట్టుకోవాలి అనే యుగంలో మనం జీవిస్తున్నాం. కానీ, గాంధి మాత్రం ఇతరుల్ని ఎలా ప్రేరేపించాలో నేర్పారు. 'కృషి లేని సంపద, 'స్పృహ లేని ఆనందం, 'గుణం' లేని జ్ఞానం, 'విలువల్లేని వ్యాపారం', 'మానవత్వం లేని శాస్త్రవిజ్ఞానం, 'త్యాగం లేని మతం' ఈ ఏడు మనిషి దృష్టి మరల్చేవని వీటిని పట్ల జాగ్రత్తగా ఉండాలని గాంధి సూచించారు. వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, అవినీతి లాంటి రుగ్మతల నుంచి మానవాళిని రక్షించుకోవడానికి ఈ ఏడు సూత్రాల అంశం నేటికీ ఆచరణీయమే. మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో గాంధీ చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తివంతంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను అంటూ గాంధీ సిద్ధాంతాల్ని, సమకాలీన ప్రపంచంలో వాటి ఔచిత్యాన్ని మోదీ స్పష్టంగా వివరించారు.

ఈ సందర్భంగా ఐరాసలో భారత్ నెలకొల్పిన ప్రత్యేక సోలార్ ప్లాంటేను మోది దేశాధినేతల సమక్షంలో ప్రారంభించారు . ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తో పాటు, సింగపూర్, భూటాన్, దక్షిణ కొరియా, సింగపూర్, జమైకా, న్యూజిలాండ్ సహా పలువురు ఇతర దేశాధినేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## ప్రభుత్వ పథకాలకు తోడ్పాటునందించాలి

చెప్పిన మాటలు నిలబెట్టుకునేలా ముందడుగు వేస్తున్నామన్నారు. బుధవారం సీఎం వైఎస్ జగన్ అధ్యక్షతన 208వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, సంబంధిత ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో బ్యాంకర్లతో సీఎం వైఎస్ జగన్ పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న, చేయబోయే పథకాలకు తోడ్పాటునందించాలని కోరారు.

సమావేశంలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మా ప్రభుత్వం విశ్వసనీయతను నిలబెట్టుకునేలా అడుగులు వేస్తోంది. ప్రభుత్వం, బ్యాంకర్లు కలిస్తేనే క్రెడిబిలిటీ. వివిధ వర్గాల ప్రజలకు చేయూతనివ్వడానికి, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. ప్రభుత్వం వివిధ పథకాల కింద అనేకమందికి నగదు ఇస్తుంది. ఈ డబ్బు నేరుగా లబ్ధిదారులకు చేరాలి. వడ్డీలేని రుణాల కింద రైతులకు, డ్వాక్రా సంఘాలకు సున్నావడ్డీ కింద ఇవ్వాల్సిన డబ్బును ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుంది. ఈ విషయంలో బ్యాంకర్లు ఏం కోరినా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మా ఆర్థికశాఖతో టచ్‌లో ఉండండి.. వడ్డీలేని రుణాల కింద ఇవ్వాల్సిన డబ్బును నిర్దేశించిన సమయానికి చెల్లిస్తాం.

**ఎక్కడ సమస్య ఉన్నా.. ప్రభుత్వం ముందుకు వస్తుంది**

గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి... సున్నా వడ్డీ కింద చెల్లింపును రశీదు రూపంలో వారికి అందిస్తారు. సున్నా వడ్డీల కింద ఎవరెవరికి వడ్డీ డబ్బులు చెల్లించాలో మాకు జాబితా ఇవ్వండి చాలు, వాటిని మేం చెల్లిస్తాం. ముద్ర పథకం రుణాల పంపిణీని విస్తృతం చేయడంపై దృష్టిపెట్టాలి. చిన్న చిన్న దుకాణాలు, తోపుడు బళ్లకింద చిరువ్యాపారాలు చేసేవారికి గుర్తింపు కార్డులు ఇస్తాం. చిరువ్యాపారులకు ప్రోత్సాహం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. ప్రభుత్వం ప్రతినెలా ఒక పథకాన్ని అమలు చేస్తుంది. దీనికి బ్యాంకర్ల సహాయ సహకారాలు అవసరం. ఎక్కడ సమస్య ఉన్నా.. ప్రభుత్వం ముందుకు వస్తుంది, వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటుంది. మేం చాలా ప్రోయాక్టివ్ గా ఉంటాం. ఖరీఫ్‌లో రుణాల పంపిణీ లక్ష్యానికి చేరువుగా ఉందని బ్యాంకు అధికారులు చెప్పడం సంతోషకరం. వర్షాలు బాగా పడ్డాయి, రిజర్వాయర్లలో నీళ్లుకూడా ఉన్నందున రబీలో రైతులకు రుణాలు ఎక్కువగా అవసరమయ్యే అవకాశం ఉంది, ఆమేరకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

**విప్లవాత్మక విధానాలు చేపట్టాం..**

వ్యవస్థలను సరిదిద్దే ప్రయత్నాలు చేస్తున్నాం, విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నాం. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. పోలవరం పనుల్లో రివర్స్ టెండరింగ్ ప్రక్రియద్వారా రూ.782 కోట్లు ప్రజలధనాన్ని ఆదా చేశాం. దేశంలో ఎవ్వరూ ఇలాంటి విప్లవాత్మక చర్యలు చేపట్టలేదు. ఏ రాష్ట్రంలో కూడా జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్‌టెండరింగ్ విధానాలు లేవు. రూ.100 కోట్లు దాటిన ఏ టెండర్‌నైనా జడ్జి దృష్టికి తీసుకెళ్తున్నాం. పారదర్శక విధానాల్లో జ్యుడిషియల్ ప్రివ్యూ అత్యుత్తమం. ఏ రాష్ట్రం కూడా రివర్స్ టెండరింగ్ అమలు చేయడంలేదు. పీపీఏల విషయంలో అదే విధంగా విప్లవాత్మక విధానాలు చేపట్టాం. అధికారంలోకి రాగానే విద్యుత్ అధికారులతో మేం రివ్యూ పెడితే డిస్కంలపై రూ.20వేల కోట్ల బకాయిలు ఉన్నాయని చెప్పారు. 13 నెలలుగా చెల్లింపులు లేవని చెప్పారు. అధిక ధరకు చేసుకున్న పీపీఏలపై సమీక్ష చేయకపోతే డిస్కంలు బతికి బట్టకట్టవు. రాష్ట్రంలో కరెంటు ఛార్జీలు చాలా ఎక్కువుగా ఉన్నాయని పారిశ్రామిక వేత్తలు వెనకడుగు వేస్తున్నారు, వేసే పరిస్థితి ఉంది. పరిశ్రమలకిచ్చే కరెంటు ఛార్జీలను ఇంకా పెంచే అవకాశం కూడాలేదు. విద్యుత్‌రంగంలో పరిస్థితులను సరిద్దిడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. విద్యుత్ రంగం పునరుద్దరణకు మీ అందరి సహకారం కావాలి అంటూ ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లను సీఎం వైఎస్ జగన్ కోరారు.

## రివర్స్ టెండరింగ్‌తో తీవ్ర కాలయాపన

దిల్లీ: పోలవరం పనులు ఎంత శాతం పూర్తయ్యాయనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని భాజపా ఎంపీ సుజనాచౌదరి డిమాండ్ చేశారు. రివర్స్ టెండరింగ్ ద్వారా తగ్గించామంటూ వైకాపా నేతలు తూతూ మంత్రంగా చెబుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో నిబంధనలు పాటించారా.. లేదా? అని సుజనా ప్రశ్నించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టులో 67 శాతం పనులు పూర్తయినట్లు గత ప్రభుత్వం వెల్లడించిందని .. మిగతా ఏయే పనులు పెండింగ్లో ఉన్నాయనే అంశంపై ప్రజలకు వివరించాల్సిన అవసరముందన్నారు . రివర్స్ టెండరింగ్ పేరిట తీవ్ర కాలయాపన చేస్తున్నారని సుజనా ఆరోపించారు . గత, ప్రస్తుత ప్రభుత్వాలు పోలవరం నిర్మాణాన్ని జాప్యం చేశాయన్నారు.

## దుర్గాదేవి స్టేజి నిర్మాణానికి భూమిపూజ



పరవాడ : మండల కేంద్రమైన పరవాడ సంతబయలు వద్ద యంగ్‌మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రులు సందర్భంగా దుర్గాదేవి ఆలయ స్టేజి నిర్మాణానికి బుదవారముభూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, సి.ఈ.సి సభ్యులు పైల శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షుడు సిరి పురపు అప్పలనాయుడు పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరము చుక్కరామునాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రీ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలు నిర్వహణకు సుమారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ నవరాత్రుల ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక కుంకుమపూజలు జరుగు తాయనీ, భక్తులుఅందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరుని అయన కోరారు.

ఈ కార్యక్రమంలో బండారు రామా రావు, పైల పోతినాయుడు, టీవీ అప్పా రావు, పోతల అప్పలనాయుడు, చుక్క రవి కుమార్, గండి ఈశ్వరరావు, రొంగలి అప్పల నాయుడు, పైల హరేష్, కసిరెడ్డి అప్పల రాజు, పైల రాధాకృష్ణ, పైల నరేష్, కోన రామారావు, కావలి వాసు, గండి నమో, ద్వారపూడి శ్రీను, పరవాడ జగదీష్‌లు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయకుని దర్శించుకున్న కె.వి.అర్



పరవాడ:పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచా యితీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయకున్ని బుధవారము అనకాపల్లి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ కన్నూరువెంకటరమణ దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరము మధ్యాహ్నం ఏర్పాటుచేయబడిన అన్నసమారాధనలో అయన పాల్గొన్నారు. ఈ అన్న సమారాధనకు భక్తులు వద్ద నుండి విశేష స్పందన లభించింది. గ్రామంలో గల ప్రజలు అందరూ ఈ అన్నసమారాధనలో పాల్గొని వినాయకున్ని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గిరిప్రసాద్, రొంగలి అప్పారావు (ఎలైసి), కృష్ణ మరియు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సచివాలయ పోస్టులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఏర్పాట్లు

- డా. ఎల్.బి కాలేజ్ వద్ద అన్ని సౌకర్యాలు కల్పన
- హెల్ప్ డెస్కులు ద్వారా అభ్యర్థులకు గైడెన్స్
- జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం: వార్డు సచివాలయ పోస్టులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు వచ్చే అభ్యర్థుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. డా.ఎల్.బి.కాలేజ్‌లో అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరిఫికేషన్ అప్‌లోడింగ్ ఏర్పాట్లను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థులకు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సుమారు 3,000 మంది అభ్యర్థులకు బుధ, గురువారం సర్టిఫికేట్‌ల వెరిఫికేషన్, అప్‌లోడింగ్ కు అనువుగా ఒక గెజిటెడ్ అధికారి, ఇద్దరు అసిస్టెంట్లు, కంప్యూటర్, జెరాక్స్ మెషీన్లు ఒక్కో రూంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బుధ, గురువారం రోజులలో హాజరు కాలేకపోయిన అభ్యర్థులకు శుక్రవారం వెరిఫికేషన్ నిర్వహిస్తారని తెలిపారు. ఇందుకోసం 15 హాలులు, 15 వెయిటింగ్ హాలులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యూకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల అరుదైన రికార్డు



సింధియా: సేవా కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల అగ్రగామిగా నిలిచి అరుదైన రికార్డు నెలకొల్పడం చాలా ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సిస్టర్ ప్రేమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకంలో అవార్డులు ప్రవేశపెట్టిన 2009నాటి నుంచి నేటివరకు వరుసగా 10సం. తమ కళాశాలకు అవార్డులు రావడం ఆనందంగా ఉందని అన్నారు. సేవా కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ అగ్రగామిగా ఉండటం గర్వకారణమని అన్నారు. జాతీయ సేవపథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల గత 10సం.లలో వరుసగా 35 అవార్డులు పొంది, రాష్ట్ర రికార్డును నెలకొల్పిందని అన్నారు. ఇటువంటి అరుదైన రికార్డు,గౌరవం రాష్ట్రంలో ఏ ఒక్క కళాశాలకు దక్కలేదని, ఇది అరుదైన రికార్డు అని అన్నారు. సేవా కార్యక్రమంలో ముందుకుపోతూ మరిన్ని సేవా పథక యూనిట్ల అవార్డులను సొంతం చేసుకొని సరికొత్త రికార్డును సొంతం చేసుకుంటామని భాగ్యలక్ష్మి ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. అనంతరం 2018-19సం.నికి గాను జాతీయ సేవాపథక యూనివర్శిటీ స్థాయి ఉత్తమ వలంటీర్అవార్డులు అందుకున్న కె.సాయిప్రత్యూష, ఎ.మాధురిని అదేవిధంగా జిల్లా స్థాయి ఉత్తమ వలంటీర్ అవార్డు పొందిన యం.లావణ్య, అమృతశర్మలను ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు. ఈ అవార్డులు రావడంలో వలంటీర్లకు చక్కటి శిక్షన ఇస్తున్న ప్రోగ్రాం అధికారులు ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయదేవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రోగ్రాం అధికారులు వై.ఆదిలక్ష్మి, వైజస్సీ, యాజమాన్యం ప్రతినిధులు, అధ్యాపకులు, పెద్దసంఖ్యలో వలంటీర్లు పాల్గొన్నారు.

### స్వర్గీయ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ కు ఘన నివాళులు



సింధియా: భారతీయ జనతాపార్టీ సిద్ధాంతకర్త, స్వర్గీయ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను భాజపా శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జీవీయంసీ 47వ వార్డు గాజువాక డిపో సమీపంలోని వివేకనందుని విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొలిమేర శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. "ఏకాత్మా మానవ వాదం" అనే సిద్ధాంతాన్ని రూపొందించి అంత్యోదయాన్ని సాధించాలని పిలుపు నిచ్చిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కె.విజయబాబు, నాయకులు ఎస్ గుప్త, బి.డి.రాములు, డి.శివ, హేమంత్, భాజపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాత కుల సర్టిఫికెట్లు జారీచేయాలి

## ఉత్తరాంధ్రయాత -శెట్టిబలిజ సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం



విశాఖపట్నంః ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో పుట్టిన యాత కులానికి సంబంధించిన వారు ఎక్కువశాతం నిరక్షరాస్యులు. వారికి తెలియకుండా శెట్టి బలిజలుగా నమోదు కాబడినారు. కావున, ఉత్తరాంధ్ర ప్రాంతంలో జన్మించినవారు అందరికీ యాత కులం సర్టిఫికెట్లు జారీ చేయాలని స్థానిక జగదాంబ జంక్షన్‌లో గల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజు గౌడ్ యాత.. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యాత కులం అత్యంత వెనుకబడిన కులం.. కావున అధికారులు వారికి అండగా ఉండాలని. గవర్నమెంట్ జారీచేసిన అనేక పథకాలకు, బీసీ, ఎంబీసీ, కుల వృత్తుల లోన్‌ల కొరకు... కుల ధ్రువీకరణ పత్రాలు అవసరం కావున యాత కులస్తులు అందరూ యాత కులం కుల ధృవీకరణ పత్రాల కొరకు సంబంధిత అధికారులకు అప్లై చేసుకుంటున్నారు. కావున వారందరికీ.. యాత కులం సర్టిఫికెట్లు అందజేయాలని.. కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కడైనా యాత్ర కులస్తులకు ఇబ్బందులు ఎదురైతే మరియు వారికి కుల సంఘం తరపున యాత కులం ధువ పతాలు కావలసినచో ఉత్తరాంధ్ర యాత శెట్టి బలిజ సంక్షేమ సేవా సంఘం వారిని సంప్రదించాలని ఈ క్రింది నెంబర్ లో 9063648888 ఫోన్ చేసి సహాయం పొందగలరని.. తెలిపారు.. యాత కులం కొరకు ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలకు ఏ విధమైన కుల ధ్రువపత్రాలు వరకు అధికారులు సర్టిఫికెట్లు జారీ చేయలేని సందర్భంలో వారికి ఉత్తరాంధ్ర యాత శెట్టి బలిజ సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని సంఘ అధ్యక్షులు పిల్లి నూకరాజు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సంఘ విద్యార్థి యువజన అధ్యక్షుడు రాజు గౌడ్ యాత. యువజన నాయకుడు పిల్లి సంతోష్ కుమార్, దేవుడు, జయ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీ నారసింహ స్వామివారిని అప్పన్న ను దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ కె.పద్మజ ఐఎయస్ కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. సింహ గిరికి చేరుకున్న వీరికి అలయ ఈ ఓ ఎం వెంకటేశ్వరరావు ఇతర అధి కారులు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా, అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వా నం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామి వారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శ నాం తరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

## వైయస్సార్ భరోసా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా విశాఖ రూరల్ బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము



సబ్బవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్సార్ భరోసా పథకాన్ని గ్రామాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విశాఖ రూరల్ బిసి సెల్ అధ్యక్షులు కోటాన రాము పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన వైయస్సార్ భరోసా పథకం సదస్సు లో ముఖ్యఅతిథిగా కోటన రాము పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నవ రత్నాలు లో భాగంగా రైతులకు వ్యవ సాయ పెట్టుబడి సాయంగా 12,500 రూపాయలు చొప్పున ప్రతి రైతుకుఅందిస్తుందన్నారు గ్రామాల్లో రైతులు ఈ పథ కాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం వ్యవ సాయ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మండలం లోని పలు గ్రామాలలో వైయస్సార్ భరోసా పథకంలో అర్హులైన రైతులను చేర్చడానికి ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సాధారణ పంటలతో పాటు ఉద్యాన పంటలు, ఈనాం భూములు డి పట్టా భూములు సాగుచేస్తున్న రైతులందరూ ఈ పథకానికి అర్హులు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొర్లి ఉమా మహేశ్వర రావు మాజీ వైస్ ఎంపీపీ కోటన కోటయ్య, కోటాన వెంకటరమణ, మరియు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ధ్రువపత్రాల పరిశీలన

## జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : గ్రామ, వార్డు ఉద్యోగాలకు నిర్వహిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం మొదటిరోజు బుధవారం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లా పరిషత్ కార్యాలయం, కృష్ణా కళాశాలలో జరుగుతున్న పరిశీలనా కార్యక్రమాన్ని సందర్శించారు. నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ ఎల్.శివ శంకర్ ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరిశీలన ప్రక్రియను ప్రణాళిక ప్రకారం జరిగేలా చూశారు. అదేవిధంగా బుల్లయ్య కళాశాల, కృష్ణా కళాశాల, సోఫియా కళాశాలలో కూడా పరిశీలన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్ల పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమైంది. పరిశీలన కు హాజరైన అభ్యర్థులతో పాటు వారి వెంట వచ్చిన తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. కార్పొరేట్ తరహాలో ధ్రువ పత్రాల పరిశీలన జరిగిందని, హాయిగా ప్రశాంతంగా, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది అని అభ్యర్థులు తెలిపారు. ముఖ్యంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వీఆర్వో, గ్రామ సర్వేయర్ ఉద్యోగాల అభ్యర్థులు మాట్లాడుతూ ఎప్పుడూ ఇంత ప్రశాంతమైన, గౌరవమైన ఇంటర్వ్యూలు చూడలేదని చెప్పారు. బుధవారం హాజరు కాలేని అభ్యర్థులు గురువారం హాజరు కావచ్చు బుధవారం నిర్వహించిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కాలేక పోయిన అభ్యర్థులు గురువారం అదే కేంద్రంలో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావచ్చునని జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు.



## 'అభ్యర్థులు ఏంటీసిడెంట్ పత్రం సమర్పించాలి'

శ్రీకాకుళం: గ్రామ, వార్డు సచివాలయ పోస్టుల ధృవీకరణ పత్రాల పరిశీలనలో అభ్యర్థులు విధిగా ఏంటీసిడెంట్ పత్రం సమర్పించాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ పోస్టుల ప్రక్రియను స్వయంగా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నివాస్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పలువురు మీడియా ప్రతినిధులకు వివరాలను బుధ వారం తెలిపారు. గ్రామ సచివాలయం వెబ్ సైట్ లో ఏంటీసిడెంట్ పత్రం డౌన్ లోడ్ చేసుకుని పరిశీలన సమయంలో విధిగా సమర్పించాలని స్పష్టం చేసారు. ధృవపత్రాల పరిశీలనకు వచ్చేటపుడు తమ సర్టిఫికేట్లను ఆన్ లైనలో అప్ లోడ్ చేసి హాజరు కావాలని అన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తి కాగానే అభ్యర్థులకు ఎస్.ఎం.ఎస్, ఇ- మెయిల్ ద్వారా సమాచారం అందిస్తూ srikakulam.ap.gov.in వెబ్ సైట్‌లో పొందుపరచడం జరుగుతోందన్నారు


విశాఖపట్నం మరియు విజయవాడ మధ్యన
ప్రవేశపెడుతున్నాం
డబుల్-డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్

రైలు నెం. 22701 విశాఖపట్నం నుండి విజయవాడ
రైలు నెం. 22702 విజయవాడ నుండి విశాఖపట్నం

రైలు నడిచే రోజులు: రైలు నెం. 22701/22702 ప్రతి సోమవారం, మంగళవారం, బుధవారం, శుక్రవారం మరియు శనివారం నడుస్తుంది.

| రైలు నెం. 22701 | | ↓ స్టేషన్ ↑ | రైలు నెం. 22702 | |
|---|---|---|---|---|
| రాక | పోక | | రాక | పోక |
| - | 0545 | విశాఖపట్నం | 2300 | - |
| 0616 | 0617 | దువ్వాడ | 2215 | 2216 |
| 0630 | 0631 | అనకాపల్లి | 2141 | 2142 |
| 0713 | 0714 | తుని | 2106 | 2107 |
| 0755 | 0757 | సామర్లకోట | 2003 | 2005 |
| 0840 | 0842 | రాజమండ్రి | 1925 | 1927 |
| 0920 | 0921 | తాడేపల్లిగూడెం | 1839 | 1840 |
| 0953 | 0954 | ఏలూరు | 1813 | 1814 |
| 1115 | - | విజయవాడ | - | 1730 |

ఈ రైలులో: ఏసి చైర్ కారు - 9, గార్డు కమ్ పవర్ కారు - 2 ఉంటాయి.

రెగ్యులర్ సర్వీసులు 27.09.2019 నుండి ప్రారంభం



ఈస్ట్ కోస్ట్ రైల్వే

PR-389/K/19-20


## ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలు



గాజువాక: భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త, స్వర్గీయ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను భాజపా శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జీవీయంసీ 61వ వార్డులో వార్డు భాజపా అధ్యక్షులు సిరసపల్లి ప్రకాష్‌రావు అధ్యక్షతన బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంఘసేవకులు, భాజపా నేత డా.కర్ణంరెడ్డి నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. "ఏకాత్మా మానవ వాదం" అనే సిద్ధాంతాన్ని రూపొందించి అంత్యోదయాన్ని సాధించాలని పిలుపు నిచ్చిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరసపల్లినూకరాజు, నాయకులు యం.సుబ్బరాజు, గొంతినకుంచారావు, రామునాయుడు, కృష్ణా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగ విధ్యార్థులకు చెవిటి మిషన్లు, చక్రాల కుర్చీలు పంపిణీ




గాజువాక: గురుదేవ్ చారిటబుల్ ట్రస్టు, హెచ్‌పిసియల్ వారి సౌజన్యంతో సమగ్ర శిక్షా విశాఖజిల్లా సహితి విద్య సమన్వయకర్త రామకృష్ణ, గాజువాక మండల విద్యాధికారి సునీత ఆధ్వర్యంలో గాజువాక మండలం వడ్లపూడి భవిత కేంద్ర దివ్యాంగుల విధ్యార్థులకు 6చక్రాల కుర్చీలు, 6కాలిపర్స్, 2చెవిటి మిషన్లు,2బ్లైండ్ స్టిక్స్‌లను బుధవారం పంపిణీచేసారు. గాజువాక భవిత కేంద్రాన్ని సమగ్ర శిక్ష విశాఖ జిల్లా సహిత విద్య సమన్వయకర్త రామకృష్ణ సందర్శించారు. దివ్యాంగ విద్యార్థుల విద్యాభ్యాసం గురించి సహిత విద్య ఉపాధ్యాయులతో చర్చించి, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం వారితో సరదాగా గడిపి వారి విద్యాభ్యాసంను పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు చక్రాల కుర్చీలు, కాలిపర్స్, చెవిటి మీషన్లు బ్లైండ్ స్టిక్స్ అందించి ఉదారత చాటుకున్న ట్రస్టువారిని, హెచ్‌పిసియల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, పిల్లలు ఉపాధ్యాయులు బి.ఉమాదేవి, ఆర్.ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పథకం రద్దు జివో 99 ఉపసంహరించుకోవాలి

### - సిపిఎం

విశాఖపట్నం : 4, 5 విడతల రైతు రుణమాఫీ కోసం గత ప్రభుత్వం ఇచ్చిన జిఓ 38ను రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ 99ను వెంటనే ఉపసహంరించుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. రైతుకు రుణభారం కాకుండా చూడాల్సిన ప్రభుత్వం, పాత రుణాన్ని రైతు నెత్తిన వేయడం సరికాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల నాలుగైదు విడతల కింద విశాఖ జిల్లాలో దాదాపు లక్ష ఖాతాల్లో రూ.141 కోట్లు రైతులు చెల్లించాల్సివుంటుంది. రైతును ఆదుకుంటామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి, అధికారం చేపట్టాక రైతు వ్యతిరేక నిర్ణయాలు చేయడం సముచితం కాదు. రైతు సమస్యలను గుర్తించి, గత ప్రభుత్వ కాలంలో విడుదల చేయాల్సిన 4, 5 విడతల రుణమాఫీ నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి. వైఎస్‌ఆర్ భరోసా పథకంతో ముడిపెట్టి రుణమాఫీ పథకం రద్దు చేయడం వల్ల రైతుకు అన్యాయం జరుగుతుంది. చంద్రబాబు ప్రభుత్వం చేసిన అలసత్వానికి రైతును బలిచేయడం జగన్ ప్రభుత్వానికి తగదు. ప్రభుత్వం 4, 5 విడతల రుణమాఫీ పథకాన్ని రద్దుచేస్తూ జిఓ విడుదల చేయడం వల్ల బ్యాంకర్లు రైతుకు నోటీసులు జారీచేసి ముక్కుపిండి వసూలు చేసే అవకాశముంది. రాజకీయ కారణాలతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వానికి తగనిపని. ఇప్పటికే రైతులు కరువుతో అల్లాడుతుంటే నేడు ఈ రుణమాఫీని రద్దు చేయడం ఎంతవరకు సమంజసం. వైఎస్‌ఆర్ రైతు భరోసా యాత్ర పేరుతో రైతుల వద్దలకు ప్రయాణం అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏమి సందేశం ఇస్తుంది.కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు రుణమాఫీ రద్దు జి.ఓ 99ను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోంది.

# విజయభాను సంపాదకీయం

## విజయవంతమైన హౌడీ-మోదీ

అమెరికా టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో హౌడీ మోదీ సభ ఊహించిన విధంగానే విజయవంతమైంది. ఉజ్వలమైన భవిష్యత్తు కోసం.. కలలను, ఆశలను పంచుకుందాం పేరిట అమెరికా టెక్సాస్ ఫోరం ఆధ్వర్యంలో ఎన్ఎన్‌జీ స్టేడి యంలో నిర్వహించిన సభకు యాభై వేల మంది భారతీయులు హాజరయ్యారు. ఏ కార్యక్రమం తలపెట్టి నా తనదైన ముద్రతో విజయవంతం చేయటంలో అందెవేసిన చేయి మోదీది. అదే క్రమంలో భారత సరిహద్దులను దాటి అమెరికాలోనూ తనదైన హవాను చాటడం మోదీ ప్రత్యేకత. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాధినేతగా మోదీ, అతిపెద్ద ఆర్థికవ్యవస్థతో మొత్తం ప్రపంచాన్ని శాసించే స్థితి కలిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న ఈ సభను ప్రపంచమంతా ఆసక్తిగా గమనించింది. హ్యూస్టన్ వేదికనుంచి ఎలాంటి ప్రకటనలు వెలువడుతాయోనని ప్రపంచమంతా ఉత్సుకత కనబర్చింది. ముఖ్యంగా అమెరికాలో స్థిరపడిన భారతీయులు కొంత కాలం గా అమెరికాలో ఎదుర్కొంటున్న అభద్రత, అనిశ్చితి నుంచి ఉపశమనం దొరుకుతుందనే ఆశ, ఉత్సాహం భారతీయుల్లో కనపడటం గమనార్హం. హ్యూస్టన్ హౌడీ మోదీ సభలో ఆశించిన ప్రకటనలేవీ రాలేదు. దీంతో భారతీయులను ఒకిం త నిరాశపర్చిందనే చెప్పాలి. నిజానికి అమెరికాలోని మోదీ మద్దతుదారులంతా గత ఎన్నికల్లో ట్రంప్‌కే ఓటేశారు. ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి వలసలపై, విదేశీయులు ఉద్యోగా లు చేయటంపై, హెచ్-1బీ వీసాలపై తీసుకున్న నిర్ణయాలు భారతీయుల్లో తీవ్ర భయాందోళన లు రేకెత్తించాయి. నరేంద్ర మోదీ తాజా అమెరికా పర్యటన వాణిజ్య, దౌత్య సంబంధాలను బలోపేతం చేసే దిశ లో కాకుండా పూర్తిగా రాజకీయ పర్యటనగా మారటం ఆశ్చర్యకరం. ఒక విదేశీ ప్రధాని పర్యటన లో అమెరికా అధ్యక్షుడు ప్రత్యక్షంగా పాల్గొనటం గతంలో ఎప్పుడూ జరుగలేదు. ట్రంప్ హ్యూస్టన్ సభలో మోదీ సరసన నిలిచి సౌహార్దతను చాటారు. అలాగే విదేశీ నేత తన పర్యటనలో అమెరికా అధ్యక్ష అభ్యర్థికి బహిరంగంగా మద్దతు ప్రకటించిన దాఖలాలు కూడా గతంలో లేవు. కొందరైతే ఉద్యోగాలను, చదువులను మధ్యలోనే వదిలేసుకొని భారత్‌కు తిరిగొచ్చారు. కొందరు కుటుంబసభ్యులు, సన్నిహితుల పెండ్లీలు, ఇతర శుభ, అశుభ కార్యాలకు కూడా రాకుండా అమెరికాలోనే ఉండిపోయా రు. భారత్‌కు వస్తే తిరిగి అమెరికా వెళ్లేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉంటయో ఉండవో నన్న భయాలు ఆవరించాయి. దేశీయ కంపెనీల సంరక్షణ పేరిట ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు భారత్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. భారత్‌నుంచి అమెరికాలోకి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకాలు భారీ గా పెంచేశారు. చైనా విషయంలో తీసుకున్న వాణిజ్యయుద్ధం స్థాయిలో కాకున్నా, భారత్ ఎగుమతులపై సుంకాలు పెంచటం ఊహించనిదే. దీనికి ప్రతిగా అన్నట్లు భారత్ కూడా కొన్ని అమెరికా ఎగుమతుల పై సుంకాలు పెంచటం గమనించదగింది. అలాగే అమెరికా-భారత్ వాణి జ్య, సౌహార్ద సంబంధాలకు ప్రతీకగా సాధారణ ప్రాధాన్యాల వ్యవస్థ (జీఎస్‌పీ)ని పేర్కొంటారు. ఇది ఇరుదేశాల వాణిజ్య సంబంధాల్లో ఐదు దశాబ్దాలుగా కీలకంగా ఉన్నది, అమెరికా భారత్‌కు ఇస్తున్న ప్రాధాన్యాన్ని చాటిచెప్పేది. అలాంటి దాన్ని ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేయటం విస్మయపర్చింది. ఇలాంటి అనేక విషయాలపై హౌడీ మోదీ సభలో ఇరుదేశాధినేతల సమక్షంలో సానుకూల ప్రకటన వస్తుందని భారతీయులు గంపెడాశతో ఎదురుచూశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే హ్యూస్టన్ సభ ఓ ఈవెంట్‌గా ముగియటం భారతీయులను తీవ్ర నిరాశపర్చిందనటంలో సందేహం లేదు. నరేంద్ర మోదీ తాజా అమెరికా పర్యటన వాణిజ్య, దౌత్య సంబంధాలను బలోపేతం చేసే దిశ లో కాకుండా పూర్తిగా రాజకీయ పర్యటనగా మారటం ఆశ్చర్యకరం. ఒక విదేశీ ప్రధాని పర్యటన లో అమెరికా అధ్యక్షుడు ప్రత్యక్షంగా పాల్గొనటం గతంలో ఎప్పుడూ జరుగలేదు. ట్రంప్ హ్యూస్టన్ సభలో మోదీ సరసన నిలిచి సౌహార్దతను చాటారు. అలాగే విదేశీ నేత తన పర్యటనలో అమెరికా అధ్యక్ష అభ్యర్థికి బహిరంగంగా మద్దతు ప్రకటించిన దాఖలాలు కూడా గతంలో లేవు. ఇప్పుడు నేరుగా అబ్‌కీ బార్-ట్రంప్ సర్కార్ అంటూ ట్రంప్ సర్కార్ తిరిగి అధికారంలోకి రావాలని మోదీ కోరటం రాజకీయవర్గాల్లో సంచలనాత్మకం అవుతున్నది. దానికి వేదికగా టెక్సాస్‌ను ఎన్నుకోవటం యాద ృచ్ఛికం కాదు. టెక్సాస్‌లో భారతీయులు అధిక శాతం ఉంటారు. వారంతా కొన్నేండ్లుగా డెమోక్రాట్లకు మద్దతుదారులుగా ఉన్నారు. ట్రంప్, మోదీ ఒకే వేదికపై నిలిచి భారతీయులను రిపబ్లికన్లవైపు మళ్లించాలని చేసిన ప్రయత్నం ఎంతవరకు సఫలమవుతుందో చూడాలి. అలాగే మోదీ హ్యూస్టన్ వేదికగా జమ్ము కశ్మీర్‌ను నేరుగా ప్రస్తావించకుండానే భారత్‌లో అంతా బాగుంద ని ఇంగ్లిష్, హిందీ, తెలుగు అన్ని భారతీయ భాషల్లో చెప్పుకొచ్చారు.



*ద్వారకానగర్ ANR షాపింగ్ మాల్ వారిచే 2వ అంతస్తులో ఏర్పాటు చేసిన ఫర్నిచర్ స్పా ఎక్సిబిషన్ కమ్ సేల్ ప్రారంభోత్సవం చేసిన VMR చైర్పర్సన్ శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు అనంతరం కొనుగోలుదారులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 15 సంవత్సరములాగా ANR షాపింగ్ మాల్ అధినేతలు నగరములో నాణ్యతకి మన్నికకి పేరెన్నికగని నగరప్రజల మన్ననలు పొందారని అన్నారు. అలాగే ఫర్నిచర్ స్పా కూడా సక్సెస్ కావాలని ఆశిస్తున్నానన్నారు.*

## ప్రపంచం ఫార్మసిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా అవంతి




భీమునిపట్నం: తగరపువలస అవంతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపక సిబ్బంది ప్రపంచం ఫార్మసిస్ట్ ల దినోత్సవం సందర్భంగా సామాజిక ప్రజలకు ఔషధ వినియోగం పై సంపూర్ణ అవగాహన కల్పించు టకు భీమిలి నగర వీధుల్లో అందరికీ ఔషధ సురక్షిత మరియు సమర్థవంతమైనవి అనే నినాదంతో అనేక ఔషధ వినియోగం లో ఫార్మసిస్ట్ ల పాత్రను తెలియజేసె అనేక నినాదాలతో బుదవారం భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ లో మందుల వినియోగం పై అవగాహన తెలుసుకొని అందులో ఫార్మసిస్ట్ పాత్రను ని గ్రహించి వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవంతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం బి వి రాజు మాట్లాడుతూ నేటి సమాజంలో కౌశల్ వినియోగంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల అనేక ఇతర రోగులకు మరియు ఔషధాల లో సరైన అవగాహన లేక వాటి వాడకం తెలియక అనేక ఔషధ రసాయనిక కలయిక వల్ల ప్రయోజనాలు కారణం అవుతుందని అన్నారు దీనివల్ల ఔషధ భద్రత అవసరమని అందులో పాత్ర అమోఘం అని అందుకు భీమిలి ప్రజలకు ఔషధ వినియో గంపై సంపూర్ణ అవగాహన కల్పించుటకు ఈ ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం ప్రియాంక మేనేజింగ్ డైరెక్టర్ వి శ్రవణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ఎంవివిఎస్ నందిష్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి గణేష్, ఎన్.రాఘవరావు ,పి ఓ వై శ్రవణ్ కుమార్, హేమ నాగ దుర్గ ఉమా శంకర్ డాక్టర్ నీలిమ డాక్టర్ హరికృష్ణ మరియు ఇతర అధికారులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరాధాకృష్ణ మూత్సవ ఆహ్వాన పత్రికావిష్కరణ



విశాఖపట్నం : విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు అధ్యక్షతన శ్రీ శ్రీ శ్రీ రాధాకృష్ణ మ హొత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ పల్ల సింహాచలం చేతుల మీదుగా సంపత్ వినాయక ఆలయంలో బుధవారం నిర్వ హించారు. నవంబర్ 12 వ తేదీన

జరుగనున్న శ్రీ రాధాకృష్ణ మూత్సవ కార్యక్రమంలో పాలు, పెరుగు యధుమేళా తదితర కార్యక్రమాలుంటాయని చెప్పారు. ఈ కార్యక్రమం గత 60 సంవత్సరాలుగా బీచ్ రోడ్ నందు యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగుతోందని ఈ సంవత్సరం బీచ్ రోడ్ లో గల గోకుల్ పార్క్ నందు ఘనంగా నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు అధ్యక్షులు ఒమ్మి సన్యాసి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పల్ల సింహాచలం పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శులు మొల్లి అప్పారావు, సబ్బి శ్రీనివాసరావు, ట్రెజరర్ పిట్ట సురేష్,వర్కింగ్ ప్రెసిడెంటు బంధం వెంకటరమణ, యువత అధ్యక్షులు పల్ల దుర్గారావు, బొట్ట వెంకట రమణ, కాళీ ప్రసాద్, నమ్మి నాగేశ్వరరావు, పల్ల రమేశ్, బమ్మిడి సూర్యనారాయణ, ఉరుకూటి అప్పారావు, లండ అప్పన్న, పంచదారల సూరిబాబు, ఆబోతుల విజయకుమార్ ,బొర సోమునాయుడు, యాదవ సోదరులు 50 మంది పాల్గొన్నారు.

## రుసగా ఎనిమిదోసారీ ముకేశ్ అంబానీనే..

న్యూఢిల్లీ: రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ దేశంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా మొదటి స్థానంలో నిలిచారు. దేశంలోని కుబేరుల జాబితాను ఐఐఎఫ్ఎల్ వెల్త్ హూరన్ విడుదల చేసింది. ఈ జాబితాలో రూ. 3,80,700 కోట్లో వరుసగా ఎనిమిదోసారి ముకేశ్ అంబానీ దేశంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా నిలిచారు. రూ. 1,86,500 కోట్లతో హిందూజా కుంటుంబం రెండోస్థానంలో నిలువగా విప్రో ఫౌండర్ అజీమ్ ప్రేమ్‌జీ మూడో స్థానంలో ఉన్నారు. అజీమ్ ప్రేమ్‌జీ ఆస్తుల విలువ రూ. 1,17,100 కోట్లు. గత సంవత్సరంతో పోల్చితే మన దేశంలో కుబేరుల సంఖ్య పెరిగినట్లు ఐఐఎఫ్ఎల్ వెల్త్ హూరన్ తన నివేదికలో పేర్కొంది.

రూ. 1000 కోట్ల కంటే ఎక్కువ సంపద కలిగిన వారు 2018లో 831 మంది ఉంటే.. ఇప్పుడు వారి సంఖ్య 953కు పెరిగినట్లు వెల్లడించింది. కాగా.. మొదటి 25 మంది కుబేరుల వద్ద ఉన్న సంపద విలువ దేశ జీడీపీలో 10 శాతాని సమానమని తెలిపిన ఐఐఎఫ్ఎల్.. మొత్తం 953 మంది వద్ద ఉన్న సంపద విలువ దేశ జీడీపీలో 27%కు సమానమని వెల్లడించింది.

## జాతీయస్థాయి ఈ బైక్ గో కార్డింగ్ ఛాంపియన్ షిప్ పోటిలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ ఆర్కె మీనా



భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి లో ఉన్న రఘు విద్యాసంస్థలో రఘు విద్యా సంస్థలు నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఈ బైక్ గో కార్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలను బుదవారం నగర పోలీస్ కమిషనర్ ఆర్కె మీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరం నూతన ఆవిష్కరణ లా దిశగా పయనించాలని అవకాశాలను సద్వినియోగం చేసుకుని వారు విజేతలుగా ఆవిష్కరిస్తారని అవకా శాలను అన్వేషిస్తూ సమాజ అవసరాలకు పరిష్కారాలను చూపడం ఎంతో అవసరం అని అన్నారు. అభ్యసనం అభ్యసనానికి ముగింపు ఉండదని నిరంతరం మనల్ని మనం మెరుగుపరచు కోవలసిన అవసరం ఉందని, యువతరం తరగతుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని వర్తమాన సమాజంలో ఉపయుక్తంగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి.రఘు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత ఆలోచనలు నూతన ఆవిష్కరణలు చేసే సామర్థ్యాలను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపకరి స్తాయి అన్నారు. విద్యార్థుల ప్రతిభ గురించి తగిన ప్రోత్సా హం అందించే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని సమాజానికి నాయకత్వం ఆవిష్కరణలు ఎంతో అవసర మని అన్నారు. దీనిని యువత సహకారం చేయాలని కోరారు. పోటీలో నిలవడం విజయం సాధించడమేనని నాయకత్వ లక్షణాలు ఇష్టమైన రంగంలో కష్టించి పనిచేసే తత్వం కలిగి ఉండాలని సూచించారు. విశాఖనగరం తొలిసారిగా జాతీయస్థాయి మోటార్ స్పోర్ట్స్ ఈవెంట్ కు వేదికగా నిలుస్తుందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి తమ కళాశాల లో ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని అన్నారు. విద్యతో సమానంగా క్రీడలు సాంకేతిక అంశాల్లో అవసరమైన శిక్షణ తోడ్పాటు సహకారం అందిస్తామన్నారు. జీఎస్టీ అడిషనల్ కమిషనర్ ఎస్ నరసింహారెడ్డి మాట్లాడుతూ యువత ఇమేజస్ తో మేక్ ఇన్ ఇండియాలో భాగం కావాలన్నారు. దేశీయంగా ఉత్పత్తి చేసే స్థాయికి ఎదగాలని సూచించారు. దీనిని సాకారం చేయడంలో యువత ముఖ్యభూమిక పోషిస్తున్నారు. ఇజ్రాయిల్ దేశం నూతన ఆవిష్కరణలతో ఆదర్శంగా నిలుస్తుందని దీని నుంచి యువతకు స్ఫూర్తి పొందాలని సూచించారు. ఇమేజ్ ఇన్ టు ఇన్నోవెట్ సీఈవో సుభాష్ మాట్లాడుతూ ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా పోటీ ఎదురవుతుంది అన్నారు. ప్రతి సంవత్స రం విద్యార్థి విద్యార్థుల నుంచి నూతన ఆలోచనలు ఆ విషయంలో చోటుచేసుకుంటున్నాయని ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన విద్యాసంస్థలకు యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. టీ హబ్ అధ్యక్షులు డాక్టర్ శాంత మాట్లాడుతూ యువత ఆవిష్కరణలు యువత పారిశ్రామికవేత్తలు గా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు.

టీ హబ్ యువ ఆవిష్కరణలకు వివరించారు. విద్యార్థుల సొంతంగా తయారు చేసిన ఈ బైకులు గో కార్టింగ్ వాహ వాహనాలను అతిథులు పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభకు అబ్బురపడి వారిని అభినందించారు. బెలూన్ ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన విద్యార్థులు విద్యార్థులను తీర్చిదిద్దిన ఈ బైక్లు గో కార్టింగ్ వాహనాలు విద్యార్థుల ప్రతిభకు దర్పణం గా నిలిచాయి. ఏషియన్ ఈ బైక్ చాలెంజ్ ఇండియన్ ప్రో కార్ట్ చాలెంజ్ కు మొత్తం దేశవ్యాప్తంగా 60 టీంలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. మొదటి రోజు 30 బృందాలు చేరుకున్నాయి. ఈ బైక్ వేగంలో 19 బృందాలు గో కార్ట్ విభాగంలో 11 బృందాలు తాము తీర్చిదిద్దిన వాహనాలతో కొలువు తీరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ ఒరిస్సా పంజాబ్ గుజరాత్ టైగర్ రాష్ట్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ పోటీకి హాజరయ్యారు. గురువారం విద్యార్థులు తయారుచేసిన నిపుణులు పరిశీలిస్తారు.

## ధృవపత్రాల పరిశీలన ప్రారంభం

శ్రీకాకుళం: గ్రామ సచివాలయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన బుధ వారం జిల్లాలో ప్రారంభం అయింది. జిల్లాలో నిబంధనల మేరకు వివిధ పోస్టులకు తయారు చేసిన మెరిట్ జాబితా ఆధారంగా అభ్యర్థులకు కాల్ లెటర్లు జారీ చేసిన సంగతి విధితమే. వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక, ఉద్యానవన, సెరీకల్చర్, డిజిటల్ సహాయకుల పోస్టుల జాబితాను తయారు చేసి అభ్యర్థులకు ఎస్.ఎం.ఎస్., ఇ-మెయిల్‌లను పంపించారు. పూర్తి చేసిన పోస్టుల జాబితాలను srikakulam.ap.gov.in వెబ్ సైట్‌లోను పొందుపరచడం జరిగింది.

బుధ వారం ప్రారంభమైన ధృవపత్రాల పరిశీలన కార్యక్రమంను జిల్లా కలెక్టర్ జె నివాస్ పరిశీలించారు. శివానీ ఇంజనీరింగు కళాశాలలో జరుగుతున్న పశుసంవర్ధక సహాయకులు, గాయత్రి కళాశాలలో జరుగుతున్న మత్స్య, సెరీకల్చర్, వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు పోస్టుల ధవపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేసి సంబంధిత పరిశీలన బృందాలకు తగు ఆదేశాలు జారీ చేసారు. అభ్యర్థులు తమ వద్ద ఉన్న ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు రెండు జెరాక్సు కాపీల సెట్లను తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం అభ్యర్థుల వద్ద ఉన్న కుల ధృవీకరణ పత్రంను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. పొరపాటున అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలలో తేవడంలో చేసిన పొరపాట్లు ఉంటే వారి నుండి వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ తీసుకుని సమయం ఇవ్వాలని అన్నారు. అభ్యర్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా సులభ ప్రక్రియలో పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి 2419 మంది అభ్యర్థులకు కాల్ లెటర్సు పంపించామని, దులో 2014 మంది డౌన్ లోడ్ చేసుకున్నారని చెప్పారు. కాల్ లెటర్స్ అందుకున్న వెంటనే ఒరిజినల్ సర్టిఫికేట్లను అప్ లోడ్ చేయాలని అన్నారు. అక్టోబరు 2వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాలు ప్రారంభం అవుతాయని, ఆనాటికి భర్తీ ప్రక్రియ పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 50 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించుటకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసామని అన్నారు. శివాని ఇంజనీరింగు కళాశాలలో



పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వి.ఆర్.ఓలు, ఏ.ఎన్.ఎం, పశుసంవర్ధక అసిస్టెంట్ల పరిశీలన., శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగు కళాశాలలో గ్రామ సర్వేయర్, విద్య- సంక్షేమ సహాయకులు, అన్ని మునిసిపాలిటీల వార్డు సచివాలయానికి చెందిన అన్ని పోస్టులకు పరిశీలన., గాయత్రి డిగ్రీ కళాశాలలో మత్స్యశాఖ, సెరీకల్చర్, వ్యవసాయ, ఉద్యానవన అసిస్టెంట్ల పోస్టులు, మహిళా ప్రొటెక్షన్ అధికారి, ఇంజనీరింగు అసిస్టెంట్ల పోస్టులకు పరిశీలన ఉంటుందని వాటిలో మార్పు లేదని కలెక్టర్ వివరించారు. అభ్యర్థుల గ్రామ సచివాలయం వెబ్ సైట్ లో సైతం తమ కాల్ లెటర్స్ ను డౌన్ లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.ఏ.ఈశ్వర రావు, ఉప సంచాలకులు డా.జగన్నాథం, తహశీల్దారు ఎస్.సుధాసాగర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అయ్యారక కులస్తులకు సముచిత స్థానం కల్పించాలి




విశాఖపట్నం : పంటలను ఏళ్లుగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న అయ్యారక కులస్తులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని అయ్యారక సంక్షేమ సంఘం విశాఖ ప్రాంతీయ శాఖ ప్రతినిధి కోరారు. బుధవారం ఉదయం వీ.జే.ఎఫ్. ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తమను బీసీ 'ఏ' లుగా గుర్తించాలని కోరారు. తమకు కనీసం సమావేశ మందిరం కూడా ఏర్పాటు చేసుకునే భాగ్యాన్ని ఇంతవరకు ఏ ప్రజా ప్రతినిధి కల్పించలేదని, కానీ ఎంపీ టి.సుబ్బిరామిరెడ్డి తమ సమస్యలపై స్పందించి సుమారు 20 లక్షల రూపాయల నిధులతో తమకు సమావేశ మందిరాన్ని కట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఇంత వరకు తమ కులస్తులు విద్యా ఉద్యోగ రాజకీయాలలో వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధులు అందరూ పార్టీలకు అతీతంగా స్పందించి తమను అభివృద్ధి బాటలో నడిపించడానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు లక్ష్మీనారాయణ, అప్పలరాజు, కర్రి రాము, లంక చిన్ని తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

CHANGE OF NAME
I, JAAJOO JAYADEV
(Old Name)
S/O JAJU VIJAY
Residing at D.No. 54-12-8/2
Sai Darshan, Near Krishna College
Maddilapalem,
VISAKHAPATNAM-530013.
Changing my name from
JAAJOO JAYADEV (Old Name)
to JAJU JAYADEV
(New Name) S/O JAJU VIJAY
hence forth I am being called as
JAJU JAYADEV
(New Name) for all purposes

## వరికి తెగుళ్ల బెడద

గొలుగొండ : వరి పంటకు తెగుళ్ల బెడద అధికమైంది. వర్షాల వల్ల వీటి ప్రభావం ఎక్కువగా ఉందని రైతులు తెలిపారు. గొలుగొండ, జోగుంపేట, కొత్తపాలెం, దారపాలెం, పాతమల్లంపేట ప్రాంతాల్లో ముందుగా నాట్లు వేయడంతో వరి పంట పొట్టదశకు చేరింది. దీనికి తోడు వర్షాలు అధికంగా కురవడంతో అగ్గి తెగులు, ఆకుముడత, పాముపొడ ప్రభావం ఉందని వారు వివరించారు.

# పెంచిన జీతాలు వెంటనే విడుదల చేయాలి

## సీఐటీయూ నాయకులు డిమాండ్

అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, హుకుంపేట, మండల మహా సభ జరిగింది. విశాఖ జిల్లా హుకుంపేట మండలంలో వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ మహా సభ జరిగింది. అంగన్‌వాడీ, ఆశా, మిడ్ డే మీల్స్ వర్కర్స్, హాస్టల్ వర్కర్స్, ఐకేపీ వెలుగు విఏఓలు, బిల్డింగ్, ఆటో రవాణా రంగ కార్మికులు హాజరయ్యారు. సిఐటియు మండల మహా సభ మండలంలో ఉద్యోగ కార్మికుల సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగింది. ఉద్యోగ భద్రత, కనీస వేతనం నెలకు రూ.18 వేలు అమలు,పెంచిన జీతాలు ఇవ్వాలి. అక్రమంగా ఉద్యోగాల నుండి తొలిగింపు నిలుపుదల, కార్మిక చట్టాల సవరణ ఆపాలని, కార్మికులకు ప్రజలకు కొనుగోలు శక్తి పెంచడం ద్వారానే దేశం ఆర్థిక సంక్షోభం నుండి బయట పడుతుందని అన్నారు. మహాసభలకు జిల్లా కార్యదర్శి ఆర్.శంకరరావు పరిశీలకులుగా హాజరయ్యారు. సీఐటియు నాయకులు కొండలరావు, లక్ష్మణ్ రావు, కృష్ణమూర్తి, ఉద్యోగా సంఘాల నాయకులు శ్రీను, కొండ బాబు, దిల్లేష్, పోతురాజు, ముత్యాలమ్మ, విజయ కుమారి, కృష్ణారావు, చిలకమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రినాధునికి 3 లక్షల విరాళం



సింహాచలం: భక్తుల కొంగుబంగారం సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విశాఖ ప్రాంతానికి చెందిన గొల్ల బాబూరావు అనే స్వామి భక్తుడు సుమారు 3 లక్షల రూపాయలు విరాళం ను అప్పన్న అన్నదానం కి 100116/రూ లు స్వామి చంధనానికి 100000/రూ లు శాశ్వత పూజ నిమిత్తం 100000/రూ లు చొప్పున సమర్పించారు ఈ చెక్ ను బుధవారం నాడు ఆయన కుటుంబ సభ్యులు ఆలయ ఏ ఈ ఓ పులి రాంబాబు మరియు రమణ గార్లకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




ఏపీపీడిడబ్ల్యూఎంఎ ఆంధ్రప్రదేశ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ విజయవాడలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌నాయుడు, హనుమంతరావు, బాపూ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎమ్ కప్‌కు సిద్దార్ధ విద్యార్ధుల ప్రతిభ



రావులపాలెం : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటాలని డైరెక్టర్ ముల్లారావు పిలుపునిచ్చారు. నియోజక వర్గ స్థాయిలో సిఎమ్ కప్ పోటీల్లో తమ స్కూలు విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని డైరెక్టర్ కె. ముల్లారావు తెలిపారు. తమ స్కూలో 9వ తరగతి చదువుచున్న ఎ. సంజయ్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం, ఎ సిద్దు షాట్‌పుట్‌లో ప్రధమ స్థానం సాదించి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని, చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని ఆయన తెలిపారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆశీర్వాదం, వర్షామేడమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీ.శే.గొడ్డేటి దేముడు 4వవర్ధంతి సందర్భంగా

# జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

కొయ్యూరు: దివంగత మాజీ శాసనసభ్యులు, మన్యం ముద్దుబిడ్డ, కీ.శే.గొడ్డేటి దేముడు నాల్గవ వర్ధంతి సందర్భంగా మండలంలో ఆయన స్వగ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీనలు గొడ్డేటి మహేష్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1వతేదీన డ్రా తీసి అక్టోబర్ 2వతేదీ నుండి 7వతేదీ వరకు వాలీబాల్ పోటీలు జరుగుతాయని, పోటీలలో గెలిచిన విజేతలకు ప్రధమ బహుమతి రూ.25, 000/-లు, ద్వితీయ బహుమతి రూ.15,000/-లు, తృతీయ బహుమతి రూ.10, 000/-లు ఇవ్వడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ ఫోన్ నెంబర్లను 9494972326, 9493425667 సంప్రదించగలరని, ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో మరుగు దొడ్లు వెంటనే బాగు చేయించాలి

## గిరిజన సంఘం నాయకులు కె.మొస్యా



అనంతగిరి : అనంతగిరి మండలం కొత్తూరు కస్తూరిభా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల వసతి గృహంలో మరుగుదొడ్లు పాడై పోవడంతో బహిర్భూమికి అరుబైటకు వెళ్తున్న విద్యార్థు నులు. ఈ సమస్య పై సీపీఎం మండల కార్యదర్శి కె.మొస్య మాట్లాడుతూ ప్రభుత్వం ఐటిడిఎ అధికారులు గిరిజన విద్యార్థు లకు ఎంతో చేస్తునమని చెపుతూ నపటికి కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమదీత అధికారులు స్పందించి వెంటనే కొత్తూరు పాఠశాలలో వెంటనే మరుగుదొడ్లు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షునిగా సింగంపల్లి అప్పలనాయుడు



చోడవరం : విశాఖ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షునిగా చోడవరం మండలం లక్కవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సింగంపల్లి అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఆయన తెలిపారు.పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

# అప్పన్నహుండీ లెక్కింపు 78 లక్షల 91వేల ఆదాయం



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు బుధవారం నాడు దేవస్థానం అధికారులు చేపట్టారు భక్తులు 25 రోజులుకు గాను 78 లక్షల 91వేల 834 రూపాయల ఆధాయం నగదురూపంలో చేకూరగా బంగారం 0.111. 900 గ్రాములు వెండి 09.910. 000 కేజీలు విదేశీ కరెన్సీ యూఎస్ఏ 114డాలర్లు సెంట్రల్ బ్యాంక ఆఫ్ ఖతార్ 100 రియ్యాధ్ ఓమెన్ 1 రియల్స్ మాల్దీవ్స్ 100 రుపియా సౌదీ అరేబియాన్ 11 ఆర్ఎం బాంక్ అఫ్ మలేషియా 21 ఆర్ఎం ఒమన్ 2 రియాద్స్ చేకూరాయి ఈ లెక్కింపు కార్యక్రమం దేవస్థాన ఈఓఎం వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డ ఆరోగ్యం

### పాయకరావుపేట ఎమ్మెల్యే బాబురావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు

కోటవురట్ల : పౌష్టికాహారం తీసుకోవడం వలనే తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ సిడిపిఒ శాంతిప్రియ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా అంగన్వాడీలు ప్రదర్శించిన వివిధ పౌష్టికాహార వంటకాలు అందర్ని ఆకట్టుకున్నాయి. వీటిని ఎమ్మెల్యే బాబు రావు సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తల్లిబిడ్డల సంరక్షణ కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. తల్లి బిడ్డల సంరక్షణే ధ్యేయంగా అంగన్వాడీలు పని చేయాలన్నారు. మాతా శిశు మరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన పౌష్టికాహారం లభిస్తుందని, దీన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సిడిపిఒ శాంతిప్రియ మాట్లాడుతూ గర్భిణీ ఆరోగ్యవంతమైన బిడ్డను జన్మనివ్వాలంటే అంగన్వాడీల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, తహశీల్దార్ రామారావు, ఎంపిడిఒ సువర్ణరాజు, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీలు, గర్భిణీలు, బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదు



అనకాపల్లి : తెలుగుదేశంపార్టీ నాయకులు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై నిత్యం తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు అన్నారు. బుధవారం ఉడ్‌పేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కూడా కాలేదన్నారు. అయినప్పటికీ అనకాపల్లి అభివృద్ధికి స్థానిక శాసన సభ్యులు చేస్తున్న కృషి విస్మరించలేనిదన్నారు. వాస్తవాలు గ్రహించకుండా తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. అనకాపల్లి మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్య నారాయణ, శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ఉనికి కోసం నిత్యం తప్పుడు ఆరోపణలు చేయడం మాను కోవాలన్నారు. నూకాంబిక అమ్మవారి ఆలయంలో బకాయి లను పట్టించుకోలేని గత పాలకులు ప్రసుత్త పాలకులను విమర్శించడం శోచనీయమన్నారు. అలాగే నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేసేందుకు అమర్‌నాధ్ కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఏమైన సూచనలు ఉంటే చేయాలని తప్ప దిగజారే ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించి ప్రజలు మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పలక రాము, జాజుల రమేష్, పొలమరశెట్టి మురళీ, బొడ్డేడ శివ, గైపూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జోగుంపేట హైస్కూల్ కమిటీ ఎన్నికలు



గొలుగొండ : గొలుగొండ మండలం జోగుంపేట హైస్కూల్ విద్యా కమిటీ ఎన్నికలు బుధవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన లాలం సత్య నారాయణ (బుజ్జి) చైర్మన్ గాను, చేపల లక్ష్మీ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

## కాపు, బీసీ, ఎస్‌సి, ఎస్‌టీ, మైనారిటీ లోన్ల కొరకు

# ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ ప్రారంభం

పెద్దాపురం : పెద్దాపురం మండలంలో గ్రామాలలో గల కాపు, బీసీ, ఎస్‌సి, ఎస్‌టీ, మైనారిటీ లోన్ల కొరకు ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ ఓపెన్ చేయబడినది. కొత్తగా దరఖాస్తు చేసుకొనదలచిన అభ్యర్థులు ఆధార్, రేషన్‌కార్డు, కులం, కుల ధృవీకరణ పత్రములు తీసుకుని వెళ్ళి ఈనెల 30వతేదీలోగా మీ దగ్గరలో గల మీ సేవా కేంద్రంలోని ఇంటర్నెట్ సెంటరులో గాని దరఖాస్తులు నమోదు చేయించుకొనవలెను. దరఖాస్తుదారుని వయస్సు 21 సంవత్సరములు నిండి 50సం॥లోపు గల వారు మాత్రమే అర్హులు. లోగద దరఖాస్తు చేసుకొని లోను మంజూరు కాని వారి దరఖాస్తులు ఈ సంవత్సరంలో కొత్తగా దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు అని తెలియజేయడమైనది.

## ఈనెల 27, 28తేదీలలో

# గోదావరి నీటి సరఫరాకు అంతరాయం

పెద్దాపురం : పెద్దాపురం పురపాలక సంఘం నీటి సరఫరాకు సంబంధించి సామర్లకోట నందు అన్నపూర్ణమ్మ గుడి వద్ద, జూనియర్ కాలేజ్ వద్ద, విమల్ బాటిలింగ్ కంపెనీ వద్ద మరియు స్వర్ణ దేవాలయం ఎదురుగా గల మెయిన్ పైపులైను లీకులు రిపేరు చేయుచున్న కారణంగా ఈనెల 27 నుండి 28వ తేదీలలో రెండురోజులు గోదావరి నీటి సరఫరాకు అంతరాయం కలుగును. కనుక పట్టణ ప్రజలు పురపాలక సంఘంనకు సహకరించవలసిందిగా కోరారు.

# వైఎస్ఆర్ ఆంధ్ర సిఎమ్‌కప్‌కు శ్రీవాణి



రావులపాలెం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే ఎపి సిఎమ్ కప్‌కు స్థానిక సంహిత జూనియర్ కళాశాల విద్యార్థి జక్కంశెట్టి శక్తి శ్రీవాణి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రామ నరేష్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికై రాష్ట్ర స్థాయిలో వైఎస్ఆర్ ఆంధ్ర సిఎమ్ కప్‌కు తమ స్కూల్లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రీవాణి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భముగా శ్రీ వాణిని డీన్ శ్రీనివాస్, అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## కార్మికుల ఆకలి కేకలు

# పట్టించుకోని ప్రభుత్వం




అనకాపల్లి : భవన నిర్మాణ కార్మికుల ఆకలి కేకలు ప్రభుత్వ పట్టించుకోలేదని, పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు డాక్టర్ కెకెవి నారాయణరావు అన్నారు. బుధవారం స్థానిక టిడీపీ కెకెవిఎ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో గత నాలుగునెలలుగా ఇసుక సరఫరా లేక పోవడం వలన ఐదువేల మందికి పైగా కూలీలు ఉపాధి అవాశాలు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విశాఖ ముడసర్లోవలో ఇసుకరిచ్, డంపియార్డ్ ఏర్పాటు చేసామని, అక్కడ నుండి ఇసుక కావలసినవారు తెచ్చుకోవాలని నాయకులు ప్రచారం చేస్తున్నప్పటికీ ఇసుక యార్డులలో, ఇసుక కొరత కారణంగా లారీలు ఎదురుచూస్తున్నాయని, తెలిపారు. జగన్ ప్రభుత్వం సెప్టెంబర్ 5 నాటికి రాష్ట్రంలో ఎక్కడా ఇసుక కొరత లేకుండా ఏర్పాటు చేస్తామని, చెప్పినప్పటికీ అందులో వాస్తవం లేదన్నారు. ఒక లారీ ఇసుక లోడ్ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏడు వేల రూపాయలు ఉంటే అదే ఇసుక లారీ ప్రస్తుతం 18 వేల రూపాయలకు గృహ నిర్మాణ దారులు కొనవలసి వస్తుందని, ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయంలో ఉచితంగా ఇచ్చిన ఇసుక యూనిట్ ధర 375 రూపాయలు చెప్పినప్పటికీ వాస్తవంగా అక్కడ 900 రూపాయలు పైబడి చెల్లించవలసి వస్తుందని నిజాన్ని కప్పిపుచ్చడానికే వైసీపీ ప్రభుత్వం బూటకపు మాటలు చెప్తుందన్నారు. పేదల ఆక్రందనలు ఎంతమాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇసుక ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని అన్నారు. ఇప్పటికైనా కల్లుతెరిచి ప్రజలకు అందుబాటులో ఇసుక డంపియార్డ్ ఏర్పాటు చేసి, గృహ నిర్మాణదారులకు ఉపసమనం కల్పించాలన్నారు. ఇసుక కొరత వలన సుమారు 16 శాఖల కూలీలు పనులు లేక పస్తులున్నారన్నారు. పనులు కల్పించే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పిఎన్‌టియూసి నాయకులు గుత్తా ప్రభాకరచౌదరి, పట్టణ కమిటీ సభ్యులు పిప్పిలి జగన్మోహన్‌రావు, దూలం ప్రసాద్, మహిళా సమాఖ్య సభ్యులు కాయల ప్రసన్నలక్ష్మి, భీశెట్టి హేమ, తదితరులు పాల్గొన్నారు.



వినాయక అనుపుమహోత్సవం సందర్భంగా కూండ్రం గ్రామంలో లిటిల్ రాస్కెల్స్ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర హాజరై అన్నసమారాధన ప్రారంభించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన వీరిని కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేసారు.

# విద్యార్థులతో డిసిఐఎల్ అవగాహన ర్యాలీ




విశాఖపట్నం : పక్షం రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛా పఖ్వాడలో భాగంగా పరిశుభ్రత గురించి అవ గాహన కల్పించడానికి డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఈ రోజు సమీప ప్రభుత్వ పాఠశాలలకు పరిశుభ్రత సందేశాన్ని తీసుకువెళ్లింది.విశాఖపట్నం -1 లోని కురుపం మార్కెట్ వద్ద ఉన్న ఎంవిడిఎం హైస్కూల్ విద్యార్థులతో డిసిఐఎల్ అవగాహన ర్యాలీని నిర్వహిం చింది. ర్యాలీకి కెప్టెన్ పి.ఎం.శరవణన్, హెచ్ఓడి (హెచ్ఆర్) తో పాటు బోధనా సిబ్బంది, డిసిఐఎల్ ఉద్యోగులు నాయకత్వం వహించారు. పాఠశాల పిల్లలు నగరంలో పరిశుభ్రమైన, ఆకుపచ్చ మరియు పరిశుభ్రమైన పరిసరాలను ఉంచడం యొక్క ప్రాముఖ్యత గురించి నినాదాలు చేశారు. ర్యాలీలో పాఠశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు, డిసిఐఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమయపాలనే విద్యార్థి అభివృద్ధికి తొలిమెట్టు

డా.కర్రి రామారెడ్డి



గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో గల ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఫార్మసి కళాశాలల ఆధ్వర్యంలో వరల్డ్ ఫార్మసి డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ఆదిత్య విద్యా సంస్థల అధినేత డా.నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా .రాజమహేంద్రవరంకు చెందిన ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డా.కర్రిరామారెడ్డి, విచ్చేయగా కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె.రవి శంకర్, డా.వి.రవి శంకర్ పాల్గొన్నారు. నిత్యవిద్యార్థి, విద్యా శిఖరం, నడిచే గ్రంధాలయం ఇలా ఎన్ని పర్యాయ పదాలైన ఆయనకు తక్కువే. డాక్టర్గా, లాయర్గా, ఉపాధ్యాయుడుగా, ప్రొఫెసర్గా, యోగా గురువుగా ఏ రంగంలో చూసిన ఆయన దానిలో పి.హెచ్.డి పట్టాతో ఆయన నూటికి నూరు శాతం అర్హుడే. అటువంటి మేధావి డా.కర్రి రామారెడ్డి ఫార్మసీ విద్యార్థులకు తన జీవిత అనుభవాలను పంచి వారిలో నూతన ఉత్సాహాన్ని జోష్ నింపారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయ పాలన పాటించాలని,సమయపాలనే విద్యార్థి అభివృద్ధికి తొలిమెట్టు అన్నారు. తనజీవితంలో 20సంవత్సరాల క్రితం తొలి పి.హెచ్.డి పట్టా తీసుకున్నానని నేటికీ జ్ఞాన తృష్ణ తీరలేదని,మనం పుట్టినప్పటినుండి కొన్ని గ్యాలన్ల నీరు త్రాగి ఉంటామని అయినప్పటికీ దాహం వేసిన ప్రతిసారి నీరు ఏవిధంగా త్రాగుతామో అదే విధంగా జ్ఞానం పొందాలనే దాహం కూడా తీరటంలేదని అన్నారు. తాను 2018 విద్యాసంవత్సరంలో ఆదిత్యలో నాగార్జున యూనివర్సిటీ ద్వారా ఎం.ఎల్.ఐ.ఎస్.సి పూర్తిచేశానని కావున నేను కూడా ఆదిత్య విద్యార్థిని అని అన్నారు.ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం కలిగి దానిని సాధించే వరకు కృషి చేస్తూ ఉండాలని సూచించారు.పార్మసీ రంగం ఎంతో పవిత్రమైనదని ఈమార్గాన్ని ఎన్నుకొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.డా.శేషారెడ్డి మాట్లాడుతూ ఒక్క డిగ్రీ పూర్తి చేయడానికే కష్ట పడిపోతున్న నేటి విద్యార్థులు డా.రామారెడ్డి వంటి వారిని చూసి ప్రభావితులై మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిలషించారు. పాఠశాల నివేదికను డా. కె.రవిశంకర్ వివరించగా పార్మసీ డేపురస్కరించుకొని పేదలకు ఒక్కొక్కరికి 200/-విలువగల జనరల్ మెడిసిన్,ఐరన్ సిరప్,కిట్ ను అందించారు. మెరిట్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందించారు. అనంతరం డా.రామారెడ్డిని ఆదిత్య యాజమాన్యం తరుపున జ్ఞాపికనిచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పాలిట గొప్ప వరమే వైయస్ఆర్ రైతు భరోసా




పరవాడ : పరవాడ,వెన్నెలపాలెం గ్రామాల్లో బుధవారము వ్యవసాయ అధికారిణి చంద్రావతి ఆధ్వర్యంలో వైయస్ఆర్ రైతుభరోసా పథకము పై రైతులుకు అవగాహనసదస్సులును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైసీపీ రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ ప్రెసిడెంట్ సిర పురపు అప్పలనాయుడు హజరైన్నారు. అనంతరము అతిథులు మాట్లడుతూ రైతులు పాలిట గోప్పవరమే వైయస్ అర్ రైతుభరోసా పదకము అని అన్నారు. పాదయాత్రల్లో ఇచ్చిన హమీలు మేరకు ముఖ్య మంత్రి జగన్ మెహన్ రెడ్డి రైతులుకు పెట్టుబడులు నిమిత్తము 12,500 రూపాయాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగము చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎవోవో వరలక్ష్మి, చల్లా కనకారావు, బండారు రామారావు, పోతల అప్పలనాయుడు మరియు అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్లో త్రాగుడు నుండి విముక్తి పై అవగాహన



అచ్యుతాపురం : త్రాగుడు సమస్యతో బాధపడుతున్నవారికి ఉచిత పరిస్కార మార్గాలు చూపిస్తున్న ఆల్కహాలిక్స్ ఎనానిమస్ గ్రూపు వారు అభినందనీయులని బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి అన్నారు .బుధవారం ఆయన బ్రాండిక్స్ లో ఆల్కహాలిక్స్ ఎనానిమస్ గ్రూపు వారితో త్రాగుడు నుండి విముక్తి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ ఆల్కహాలిక్స్ ఎనానిమస్ గ్రూపు వారు తమ సొంత ఖర్చులతో త్రాగుడు సమస్యతో బాధపడుతున్న వారి ఇంటికి వెళ్లి త్రాగుడు మానిపించేలా చేస్తా రన్నారు. త్రాగుడుకు అలవాటై మాన లేకుండా ఉన్నవారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డ్రైవర్స్, సెక్యూరిటీ గార్డ్స్, ఉద్యోగిని కమిటి సభ్యులు, హౌస్ కీపింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన చోడవరం షుగర్స్ మహాజన సభ

- గత పాలకుల తప్పిదాల వలన 175 కోట్లు అప్పుల ఊబిలో ప్యాక్టరీ
- జగన్మోహన్రెడ్డి ప్రభుత్వ సహకారంతో వచ్చే ఏడాదిలోగా ఫ్యాక్టరీని గాడీలో పెడతాం - చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



మహాజన సభకు హాజరైన చెరకు రైతులు

చోడవరం : చోడవరం సహకార చక్కెర కర్మాగారంలో బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన 49వ చెరకు రైతుల మహాజన సభ ప్రశాంతంగా ముగిసింది. షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి, వి.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాజన సభకు ముఖ్యఅతిధులుగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో పాటు ప్రభుత్వ విప్, మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావు, ఆర్.డి.వో సీతారామయ్య, అసిస్టెంట్ కేన్ కమీషనర్ జి.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొని ఫ్యాక్టరీ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ గత పాలక వర్గం చేసిన తప్పిదాల వలన ఫ్యాక్టరీ గతంలో ఎప్పుడూ లేని విధంగా తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటూ ప్రస్తుతం రైతుల బకాయిలు, కార్మికుల వేతనాలు చెల్లించలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. ముఖ్యంగా గత ఐదేళ్ళ కాలంలో ఫ్యాక్టరీ యంత్రాల పేరుతో సుమారు 35 నుంచి 40 కోట్లు అనవసరపు ఖర్చు గత పాలకవర్గం చేసిందన్నారు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో ఫ్యాక్టరీ ఆర్ధిక భారం నుంచి గట్టెక్కించేందుకు 200 కోటుల ప్రభుత్వం నుంచి మంజూరు చేయడం జరిగిందన్నారు. గత పాలకులకు 25 కోట్ల లాభాలతో ఫ్యాక్టరీని అప్పగిస్తే నేడు పీకల్లోతుకష్టాలలోకి తీసుకువచ్చిందని, ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్రెడ్డి దృష్టికి ఫ్యాక్టరీ సమస్యలు తీసుకువెళ్ళి వచ్చే ఏడాదిలోగా ఫ్యాక్టరీని పూర్తిగా గాడిలో పెడతామని రైతులకు హామీ ఇచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ 5 లక్షల క్రషింగ్ సామర్ధ్యం ఉన్న ఫ్యాక్టరీకి వాస్తవానికి 500 మంది కార్మికులు సరిపోతారని, అయితే గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో మూడు వందల మంది కార్మికులను అదనంగా తీసుకోవడంతో ఫ్యాక్టరీపై ఏడాదికి 4 వేల కోట్లు భారం పడిందన్నారు. దీనిపై అధికారులు చర్చించి అవసరమైన మేరకు కార్మికులను విధులలోకి తీసుకోవాలన్నారు. ఫ్యాక్టరీ సమస్యలు పరిష్కరిచేందుకు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు మహాజన సభలో రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రా చర్చావేధిక నాయకులు కొణతాల ప్రధాన అనుచరులు తనకల జగన్ మాట్లాడుతూ చెరుకు పంటకు తగిన గిట్టుబాటు ధరలేక,పెట్టుబడులు, కూలీల రేటు పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.

అలాగే చాలా గ్రామాలలో చెరకు పంట తెగుళ్ళ బారిన పడి పూర్తిగా నష్టపోతున్నారని ప్రభుత్వం రైతులను ఆదు కోవాలని, అలాగే చెరకు సాగును ఎన్ఆర్ఈజిఎస్ పనులతో అనుస&స్త్రంధానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్లు దొండా రాంబాబు, గూనూరు మళ్ళు నాయుడు, మాజీ సీడీసి ఛైర్మన్ దొండా రాంబాబు,పప్పల రమణ మూర్తి, ధర్మిశెట్టి నారాయణరావు చోడవరం, మాడుగుల నియోజకవర్గంకు చెందిన చెరకు రైతులు, అధికారులు తదితదరులు పాల్గొన్నారు.

# లంక భూములకు రక్షణకు కృషి చేస్తా : ఎమ్మెల్యే చిర్ల



రావులపాలెం : గోదావరి వరద సమయాల్లో లంక భూములు నీటి ప్రవాహానికి కొట్టుకు పోకుండా తగు చర్యలు తీసుకోవాలని పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్, శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్ కృష్ణారావు కోరారు. మండల పరిధి గోపాలపురం లంక భూములను అధికారులు, శాసనసభ్యులు సమీక్షించారు. ఈ సందర్భముగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిం చారు. గోదావరి వరద సమయాల్లో కోతకు గురవుతున్న పంట భూములను రక్షించాలని కోరారు. గోదావరి ఏటిగట్లకు రివిట్మెంట్లు, ముంపుకు గురవుతున్న పంట పొలాల వద్ద అండర్ సైఫెన్స్ నిర్మించాలని, కోతకు గురవు తున్న లంక భూములను పడవపై వెళ్ళి పరిశీ లించారు. గతంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో అధికారులు పరిశీలించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డివిజన్ ఇఇ రవిబాబు, అమలాపురం డిఇ రాంబాబు, గన్నవరం సబ్ సెక్షన్ డిఇ శ్రీనివాస్, హెడ్ వర్క్స్ డిఇ శ్రీనివాస్, డ్రైన్స్ డిఇ బుల్లిరాజు, నాయకులు కనుమూరి శ్రీనివాస రాజు, సూర్యనారాయణరాజు, కొల్లి శ్యాంసన్, సరిపెల్ల రంగరాజు, కునాధరాజు రంగరాజు, జెఇ సుందరసింగ్, ఆత్రేయపురం జెఇ సత్యనారాయణ, జెఇ ప్రసాద్, డ్రైన్స్ జెఇ పాల్గొన్నారు.

# కోటవురట్ల మండలంలో
## ఇద్దరు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు సస్పెండ్

కోటవురట్ల : మండలంలో కైలాసపట్నం గ్రామ పంచాయతీ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు సప్పారపు జ్యోతి బినామీ మస్టర్లు వేయడంతో గ్రామ పంచాయతీ మాజీ ప్రజాప్రతినిధులు ఫిర్యాదుతో అధికారులు విచారణ చేయడంతో బినామీ మస్టర్లు వేసినట్టు తేలడంతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచా లకులు సందీప్ సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారని ఎపిఒ నాగరాజు తెలిపారు. పికెపల్లి గ్రామ పంచాయతీ క్షేత్ర సహాయ కులు రొంగలి రామకృష్ణ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ప్లేక్సీలు వేసుకోవడం వలన సస్పెండ్ చేసునట్లు తెలిపారు.

# ఈ నెల 29 నుండి 8వతేదీ వరకు
## సత్యదేవుని సన్నిధిలో దసరా మహోత్సవాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం నందు కొలువై యున్న శ్రీశ్రీశ్రీ వన దుర్గమ్మ వారి ఆలయంలోను మరియు శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం లోనూ దసరా మహోత్సవాలు సందర్భంగా ఈ నెల 29వ తేదీ నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు అత్యంత వైభవంగా దసరా మహోత్సవాలు జరుగును.ఈ దసరా మహోత్సవాలలో భాగంగా ప్రతీ రోజు అమ్మవారు ఒక విశేషమైన అలంకారములో దర్శనము ఇచ్చెదరు. ముఖ్యంగా ఈ దసరా మహోత్సవాలు జరుగు రోజులలో సాయం కాలము జరుగు దర్బారు సేవ ప్రధాన ఆలయంలో నిర్వహించబడును. అందువలన పంచ హారతుల సేవా టిక్కెట్లు భక్తులకు విక్రయించబడవు. కావున యావన్మంది భక్తులు, గ్రామస్థులు ఈ దసరా మహో త్సవాలలో పాల్గొని అమ్మవార్ల కరుణా కటాక్షములకు పాత్రులు కాగలరని దేవస్థానం ఈవో వి.త్రినాధరావు కోరారు.

# బిఆర్టీకోలనీ వైద్య శిబిరానికి విశేష స్పందన



అనకాపల్లి : మండలంలో పిసినికాడ పంచాయితీ బిఆర్టీ కోలనీలో బుధవారం ప్రపంచ ఫార్మాసిస్టు డే సందర్భంగా నిర్వహించిన వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిభిరానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు ప్రముఖ జనరల్ ఫిజీషియన్ బి. లక్ష్మీ నర్సింహారావు, దంత వైద్యులు కె. యశ్వంత్, ఈఎన్టీ వైద్యులు చదరం గీతాంజలి, వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ లక్ష్మి, రత్నాల ప్రకాషరావు, మొల్లేటి శివాజీ, పీలా సంతోష్, బుద్ద నాగేశ్వరరావు, ఈశ్వరరావు, సతీష్, సంతోష్, కొండబాబు, దొడ్డి కృష్ణ, గ్రామ వాలంటరీలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డు అసిస్టెంట్లు పనులను పర్యవేక్షించాలి



రావులపాలెం : కూలీలకు 100 రోజులు పని దినాలు కల్పించేందుకు కృషిచేయాలని ఎమ్పిడిఓ రాజేంద్రప్రసాద్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎపిఓ సత్యవతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్పిడిఓ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎమ్పిడిఓ మాట్లాడుతూ ఫీల్డు అసిస్టెంట్లు మండలంలో కొత్త పనులు గుర్తించాలని, కూలీలకు ఎప్పటికప్పుడు పనులు కల్పించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కొత్తగా కొబ్బరి చెట్లు చుట్టూ పల్లెం నిర్మించుటకు అనుమతులు వచ్చాయని, పనులు సంఖ్యను పెంచుకొని వందరోజుల పనిదినాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం : కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని జోగినాధుని పాలెం గ్రామానికి చెందిన ఇటంశెట్టి లక్ష్మీకి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.2.50లక్షల మంజూరు పత్రాన్ని బుధవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ లక్ష్మీకి ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఈ మొత్తం విడుదలైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, వర్రి శ్రీనివాసనాయుడు, కర్రి శ్రీను పాల్గొన్నారు.

# న్యాయవాదులు విధుల బహిష్కరణ

భీమునిపట్నం: విశాఖపట్టణంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని ఈనెల25నుంచి27వరకు విధులను బహిష్కరిస్తున్నట్లు భీమునిపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. జనార్ధనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టును విశాఖ పట్టణంలో ఏర్పాటు చేయడానికి కేసులు పరంగా,సౌకర్యాలు పరంగా, మౌళిక సదుపాయాలు పరంగా,వాతావరణం పరంగా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వెంకటేష్, కోశాధికారి ముమ్మిడిశెట్టి



సునీల్,సీనియర్ న్యాయవాదులు ఎం.ఎస్ గౌతమ్, పి.వెంకటేశ్వ ర్రావు,గణేశ్వ ర్రావు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# లాభాల బాటలో టౌన్ బ్యాంకు

## తుఫాను బాధితులకు సీఎం సహాయనిధికి రూ.8లక్షలు విరాళం



కాకినాడ: రూ 7.48 కోట్ల లాభాలతో టౌన్ బ్యాంకు అభివృద్ధిపథంలో పయనిస్తోందని దికాకినాడ కో- ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ చిట్టూరి రవీంద్ర తెలిపారు. కాకినాడ జయ రెసిడెన్సీ హోటల్లో బ్యాంకు 40వ వార్షిక నివేదిక వివరాలు తెలియచేస్తూ,1980 సంవత్సరంలో ప్రారంభమైన టౌన్ బ్యాంకు18 బ్రాంచ్‌లు ఏర్పాటు చేసుకుని, ప్రతి సంవత్సరం అభివృద్ధిపథంలో పయానిస్తో ందని తెలిపారు.పూర్తి కంప్యూటరి కరణ,కోర్ బ్యాకింగ్ ప్రతి బ్రాంచ్‌లో ఏర్పాటు చేసామన్నారు. ఈ ఏడాది ఆడిట్‌లో 'ఏ' గ్రేడ్ సాధించిం దని,రిజర్వుబ్యాంకు నిబంధనలు ప్రకారం ది.31-03-2019 నాటికి డిపాజిట్లలో 19.25 శాతం ఎస్.ఎల్.ఆర్యన్.డి.టి.యల్ పై సిఆర్ ఆర్ 4శాతం నిర్వహిస్తున్నామని అన్నారు.మొత్తం పెట్టుబడులు రూ.249.28కోట్లుకాగా, ప్రభుత్వ సెక్యూరిటిలలో రూ.153.22కోట్లు,షెడ్యూల్ బ్యాంకులలో రూ.83.97కోట్లు,ఇతరములకు రూ.12.21కోట్లు పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూ ఆదాయ పన్నులు చెల్లించిన తర్వాత బ్యాంకు నికరలాభం రూ.7.48 కోట్లుగా ఉందన్నారు. బ్యాంకు సభ్యుల పిల్లలకు మెరిట్ స్కాలర్ షిపులు రూ.1,35,000 ఇవ్వడం జరిగిందని, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్ని, ఋణ గ్రహీతలకు భీమా చేయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శ్రీకాకుళంలో వచ్చిన తుఫాను బాధితులకు రూ.8,00,000లు ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వడం జరిగిందని, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, విజయవాడలో నాలుగు బ్రాంచీల ఏర్పాటు కొరకు రిజర్వు బ్యాంకు అనుమతి కొరకు ప్రయత్నిస్తున్నామని రవీంద్ర తెలిపారు.ఈ సమావేశంలో తోటసుధీర్, గొడితి వెంకట కృష్ణమూర్తి, మదాని మొహిద్దీన్ ఖాన్, కంటిపూడి సత్యనారాయణ, విశ్వనాధం భాస్కర రామ శర్మ, సత్తి రామరెడ్డి, పి.వెంకటేశ్వరరావు,సి.సుగుణరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ పోస్టుల ధృవపత్రాల పరిశీలన ప్రారంభం

శ్రీకాకుళం: గ్రామ సచివాలయ పోస్టులకు ఎంపికైన అభ్యర్ధుల ధృవపత్రాల పరిశీలన బుధ వారం జిల్లాలో ప్రారంభం అయింది. జిల్లాలో నిబంధనల మేరకు వివిధ పోస్టులకు తయారు చేసిన మెరిట్ జాబితా ఆధారంగా అభ్యర్ధులకు కాల్ లెటర్లు జారీ చేసిన సంగతి విధితమే. వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక, ఉద్యానవన, సెరీకల్చర్, డిజిటల్ సహాయకుల పోస్టుల జాబితాను తయారు చేసి అభ్యర్ధులకు ఎస్.ఎం.ఎస్., ఇ మెయిల్ లను పంపించారు. బుధ వారం ప్రారంభమైన ధృవపత్రాల పరిశీలన కార్యక్రమంను జిల్లా కలెక్టర్ జె నివాస్ పరిశీలించారు. శివానీ ఇంజనీరింగు కళాశాలలో జరుగుతున్న పశుసంవర్ధక సహాయకులు, గాయత్రి కళాశాలలో జరుగుతున్న మత్స్య, సెరీకల్చర్, వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు పోస్టుల ధవపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేసి సంబంధిత పరిశీలన బృందాలకు తగు ఆదేశాలు జారీ చేసారు. అభ్యర్ధులు తమ వద్ద ఉన్న ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు రెండు జెరాక్సు కాపీల సెట్లను తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం అభ్యర్ధుల వద్ద ఉన్న కుల ధృవీకరణ పత్రంను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. పొరపాటున అభ్యర్ధులు తమ ధృవీకరణ పత్రాలలో తేవడంలో చేసిన పొరపాట్లు ఉంటే వారి నుండి వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ తీసుకుని సమయం ఇవ్వాలని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి 2419 మంది అభ్యర్ధులకు కాల్ లెటర్సు పంపించామని, దులో 2014 మంది డౌన్ లోడ్ చేసుకున్నారని చెప్పారు. కాల్ లెటర్స్ అందుకున్న వెంటనే ఒరిజినల్ సర్టిఫికేట్లను అప్ లోడ్ చేయాలని అన్నారు. అక్టోబరు 2వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాలు ప్రారంభం అవుతాయని, ఆనాటికి భర్తీ ప్రక్రియ పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 50 మంది అభ్యర్ధుల సర్టిఫికేట్లను పరిశీలించుటకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసామని అన్నారు. శివాని ఇంజనీరింగు కళాశాలలో పంచాయతీ కార్యదర్శులు, పశుసంవర్ధక అసిస్టెంట్ల పరిశీలన., శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగు కళాశాలలో గ్రామ సర్వేయర్, విద్య- సంక్షేమ సహాయకులు, అన్ని మునిసిపాలిటీల వార్డు సచివాలయానికి చెందిన అన్ని పోస్టులకు పరిశీలన., గాయత్రి డిగ్రీ కళాశాలలో మత్స్యశాఖ, సెరీకల్చర్, వ్యవసాయ, ఉద్యానవన అసిస్టెంట్ల పోస్టులు, మహిళా ప్రొటెక్షన్ అధికారి, ఇంజనీ రింగు అసిస్టెంట్ల పోస్టులకు పరిశీలన ఉంటుందని వాటిలో మార్పు లేదని కలెక్టర్ వివరించారు.

# రాష్ట్ర స్థాయి పుట్ బాల్,నెట్ బాల్ జట్ల ఎంపిక



భీమునిపట్నం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగ నున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా నుంచి వాలీబాల్, నెట్ బాల్ జట్లను ఎంపిక చేశారు. ఈనెల 28,29,30 తేదీలలో చిత్తూరు జిల్లా,మదన పల్లె లో జరగనున్న పుట్ బాల్ పోటీలకు జివిఎంసి స్టేడియంలోను ఎంపిక జరిగింది. 17 ఏళ్ళ లోపు బాలబాలికలు ఒక్కో జట్టుకు 17 మంది ఎంపికయ్యారు. అదేవిధంగా ఈనెల 28,29,30 తేదీలలో నెల్లూరు జిల్లా, ఆత్మకూరు లో జరగనున్న రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక స్థానిక సెయింట్ ఆన్స్ హైస్కూల్ లో జరిగింది. ఇందులో 14 నుంచి 17 ఏళ్ళ లోపు బాలబాలికలు జట్టుకు 12 మంది ఎంపికయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సెయింట్ ఆన్స్ హైస్కూల్ కో ఆర్డినేటర్ సిస్టర్ దీప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎన్.లలిత్ కుమార్, సెయింట్ ఆన్స్ హైస్కూల్ పి డి నల్లా.శ్రీను వివిధ పాఠశాలలనుంచి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ అన్నదానం



కాకినాడ: కాకినాడ టాక్సీ డ్ గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా బుధవారం భారీ అన్నదానం జరిగింది.లక్ష్మీ గణపతి టాక్సీ ఓనర్లు, డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 6వేల మంది ప్రజలు అన్నప్రసాదం స్వీకరించారు.1985లో స్థానిక బాలాజీ చెరువు సెంటర్‌లో ఏర్పడిన ఈ టాక్సీ స్టే%శీ%డ్నగర విస్తరణ లో భాగంగా ఇంద్రపాలెం లాకులు వద్దకు20 సంవత్సరాల క్రితం మార్చారు. నవరాత్రులు తొలి రోజు గంగాధర్ సినీ మ్యూజిక్ నైట్ జరిగేది.

ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోనే మంచి పేరుంది. ఇందులో సినీ నేపధ్య గాయకులు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం, జానకి, పిఠాపురం నాగేశ్వరరావు, స్థానిక కళాకారులు పాటలు ఆలపించేవారు. కాలక్రమంలో అలనాటి సాంప్రదాయాలను అనుసరించి నవరాత్రులు, అన్నదానం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నామా ప్రకాష్, కార్యదర్శి చంద్రశేఖర్, దుర్గారావు, వల్లి రమణ, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేయాలి: చిట్నీడి



కాకినాడ: ప్రతి ఒక్క కార్యకర్త అంకిత భావంతో పనిచేస్తూ దీనదయాల్ మార్గంను అనుసరించాలని లని నగర భాజాపా అధ్యక్షుడు చిట్నీడి శ్రీనివాస్ అన్నారు.స్థానిక అశోక్ నగర్ బీజేపీ సీనియర్ సిటిజన్ సెల్ క్యాలయంలో బీజేపీ మూల పురుషులు ఏకాత్మ మానవతావాదం సిద్ధాంత కర్త పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ 103 వ జయంతి కార్యక్రమం కన్వీనర్ చిన్నసుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ నగర అధ్యక్షులు చిట్నీడి శ్రినివాస్ అతిధిగా పాల్గొని శ్రీదీనదయాల్ జీవిత విశేషాలు తెలియజేస్తూ,కార్యకర్తలు ఆయన చూపిన మార్గంలో అంకిత భావంతో పనిచేయాలన్నారు.నగర బీజేపీ సభ్యత్వ ప్రముఖ్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ ఆయన సిద్ధాంతం ఆధారంగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ అనేక సమాజంలోని అందరి శ్రేయస్సుకు అనేక పథకాలు అందించారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసు,నగర మహిళామోర్చా అధ్యక్షురాలు గూటూరు పద్మ,లక్ష్మణ రావు,పితాని అరుణ,భానోజి రావు,నళిని, కర్రిసత్యనారాయణ,జగదీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.తదనంతరం మిఠాయి పంచారు.











విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం బర్మా క్యాంప్ 37 వ వార్డు ఇందిరా నగర్ 1 కమ్యూనిటీ హాల్ లో 37 వ వార్డు గ్రామ వాలంటరీ లకు సంబంధించి 37 వ వార్డు జి వి ఎం సి ఆర్ పి లతో గ్రామ వాలంటరీ ల పనితీరు గురించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న 37 వ వార్డు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడ్డేటి నాగేశ్వరరావు(నాగు) ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ పి గణేష్, పి గోపి, కన్వీనర్ పి అప్పారావు, రంజిత్ నాయకులు పాల్గొన్నారు.

# జోగుంపేట హైస్కూల్ కమిటీ చైర్మన్‌గా సత్యనారాయణ

గొలుగొండ: గొలుగొండ మండలం జోగుంపేట హైస్కూల్ విద్యా కమిటీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన లాలం సత్య నారాయణ(బుజ్జి) చైర్మన్ గాను, చేపల లక్ష్మీ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వీరిని పలువురు అబినందించారు.

# వేణు మాధవ్ కన్నుమూత

( మొదటిపేజీ తరువాయి )

ఎన్టీఆర్ పాటలకు డ్యాన్సులేయడం, వారిని అనుకరించి మాట్లాడటం మొదలైనవన్నీ చేసేవాడు. 30 డిసెంబర్, 1979లో వేణు మాధవ్ జన్మించారు.

**వేణు కోలుకుంటాడనుకున్నా**





**పవన్‌కల్యాణ్**

అందరినీ నవ్వించే వేణుమాధవ్ ఇక లేరనే విషయం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. వేణుమాధవ్ మృతి పట్ల పవన్‌కల్యాణ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న వేణుమాధవ్ కోలుకుంటారని అనుకున్నా. నటుడిగా ఎంతో భవిష్యత్ ఉన్న వేణు మరణం ఎంతో బాధాకరమైన విషయం. నేను గోకులంలో సీత సినిమా నుంచి వేణుతో కలిసి పలు చిత్రాల్లో నటించాను. హాస్యం పండించడంలో వేణమాధవ్ మంచి టైమింగ్ ఉన్న నటుడు. ఆయన తన మిమిక్రీతో అందరినీ సరదాగా నవ్వించేవారు. వేణుమాధవ్ కుటుంబానికి జనసైనికుల తరపున నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్‌కల్యాణ్ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

**ఎన్టీఆర్ అంటే వేణుమాధవ్‌కు ప్రాణం**


**టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు**

ప్రముఖ హాస్యనటుడు వేణుమాధవ్ మృతిపట్ల టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేణుమాధవ్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సినీ కళాకారుడిగా, హాస్యనటుడిగా వేణుమాధవ్ చెరగని ముద్ర వేశారు. ఆయన మృతి తెలుగు సినీరంగానికి, టీడీపీకి తీరనిలోటు. టీడీపీని, ఎన్టీఆర్‌ను వేణుమాధవ్ ఎంతో అభిమానించేవారు. మహానాడులో మిమిక్రీ ప్రదర్శన ద్వారా ఎన్టీఆర్‌ను ఆకట్టుకున్నారు. టీడీపీ తరపున ఎన్నికల్లో ప్రచారం చేశారని చంద్రబాబునాయుడు గుర్తు చేసుకున్నారు.

**వేణుమాధవ్ మృతిపట్ల**

**టీ-సీఎం కేసీఆర్ సంతాపం**

ప్రముఖ సినీ హాస్యనటుడు వేణుమాధవ్ మృతిపట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. వేణుమాధవ్ కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేణుమాధవ్ తన నటనతో అనేక మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని సీఎం కేసీఆర్ ఆ భగవంతుడిని ప్రార్ధించారు.




**వేణు మాధవ్ సినీ ప్రస్థానం..**

హాస్యనటుడు వేణు మాధవ్ సినీ రంగంలోకి ప్రవేశించక ముందు హిమాయత్ నగర్‌లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టెలిఫోన్ ఆపరేటర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆఫీసు ఫోన్‌కి ఎక్కువగా వేణు మాధవ్ పర్సనల్ కాల్స్ వచ్చేవి. దీంతో ఆయనని, అసెంబ్లీలోని టీడీఎల్పీ ఆఫీసులో లైబ్రరీ అసిస్టెంటుగా చేర్చారు. తరువాత ఎన్టీఆర్ ఇంట్లో అసిస్టెంట్‌గా కూడా కొద్దిరోజులు పనిచేశాడు. బొమ్మతో మిమిక్రీ చేస్తాడు కాబట్టి ఎన్టీయార్ ఆయన్ని "బొమ్మగారూ!" అని ఆప్యాయంగా పిలిచేవారు.

అసెంబ్లీలో పని చేస్తున్న సమయంలో వేణు మాధవ్ రవీంద్ర భారతికి తరచుగా వెళ్లేవారట. ఒకసారి ఆకృతి సంస్థ వాళ్లు మాటల రచయిత దివాకర్ బాబుకి చేసే సన్మాన కార్యక్రమంలో వేణు మాధవ్ చిన్న ప్రదర్శన ఇచ్చారు. ఇది చూసిన అచ్చి రెడ్డి, కృష్ణారెడ్డి వేణుకి సినిమాలో అవకాశం ఇస్తామని అన్నారు. అన్నట్టుగానే ఎస్వీ కృష్ణారెడ్డి తెరకెక్కించిన సంప్రదాయం (1997) చిత్రంలో ఆయనకి అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత పలు చిత్రాలు చేసినప్పటికి, తొలి ప్రేమ చిత్రంలో అమ్మాయిలపై ఆయన చెప్పిన చాంతాడంత డైలాగ్‌తో వేణు మాధవ్ అందరి ద ృష్టిలో పడ్డాడు. దిల్ సినిమా కూడా మంచి పేరు వచ్చింది. లక్ష్మి సినిమాతో ఉత్తమ హాస్యనటుడిగా నంది అవార్డును అందుకున్నాడు.ఇంకా అతనికి పేరు తెచ్చిన సినిమాలు తొలిప్రేమ, సై, ఛత్రపతి, మొదలైనవి. నల్లబాలు నల్ల తాచు లెక్క అని వేణు మాధవ్ చెప్పిన డైలాగ్ చాలా







ఫేమస్. వెండితెరపైనే కాదు బుల్లితెరపై కూడా ఆయన రాణించారు. పలు కార్యక్రమాలకి ఆయన యాంకర్‌గా కూడా పని చేశారు. రాజకీయాలలోను చురుకుగా పని చేవారు. దాదాపు 600కి పైగా సినిమాలలో నటించిన వేణు మాధవ్ హంగామా, భూ కైలాస్ చిత్రాలలో హీరోగా చేశారు. ఆయనకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనారోగ్య కారణాల వలన ఐదేళ్లుగా సినిమాలకి దూరంగా ఉన్నారు వేణు మాధవ్. చివరిగా రుద్రమదేవి చిత్రంలో కనిపించారు

# గ్రామ సచివాలయ పరీక్షల్లో ఝూన్సీకి ప్రథమ స్థానం



విశాఖ సిటీః ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సచివాలయ పరీక్షల్లో పట్నాయకుని ఝూన్సీ ప్రథమ స్థానంలో నిలిచింది. డిజిటల్ అసిస్టెంట్ విభాగంలో నిర్వహించిన పరీక్షల్లో ఆమె ఈ ఘనత సాధించింది. ఝూన్సీ పత్రాల ధ్రువీకరణ కార్యక్రమం అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ కృష్ణ కాలేజీలో బుధవారం నిర్వహించారు.

# కుప్పకూలిన మిగ్ 21 విమానం



భోపాల్: ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)కు చెందిన మిగ్21 శిక్షణ విమానం కుప్పకూలింది. శిక్షణ నిమిత్తం ఇద్దరు పైలెట్లతో వెళ్తున్న మిగ్ విమానం మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో బుధవారం కుప్పకూలింది. ఈ ఘటనలో అదృష్టవశాత్తు ఇద్దరు పైలెట్లు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదంలో విమానం పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఎయిర్ ఫోర్స్ అధికారులు స్థానికులు సహాయంతో సహాయ చర్యలను చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.



బుధవారం విశాఖ జిల్లాలో ఉన్న శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మరియు ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), పాప, బాబు మరియు విశాఖ జిల్లా వాసి ఆడారి ఆనంద్ తదితరులు

## బ్యాంకుల మూసివేత నిజంకాదు

హైదరాబాద్: కొన్ని కమర్షియల్ బ్యాంకులను మూసివేస్తున్నట్లు వస్తున్న వార్తలను బుధవారం ఆర్బీఐ ఖండించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజంలేదని ఆర్బీఐ చెప్పింది. కొన్ని బ్యాంకులను మూసివేస్తున్నట్లు వస్తున్న ఊహాగానాల్లో నిజం లేదని కూడా ఫైనాన్స్ సెక్రటరీ రాజీవ్ కుమార్ తెలిపారు.

కష్టమర్లకు ఉత్తమమైన సేవలను అందించేందుకు ప్రభుత్వమే పబ్లిక్ సెక్టార్ బ్యాంకులను బలోపేతం చేస్తుందని రాజీవ్ కుమార్ తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

**సెయింట్ జోసఫ్ హైస్కూల్ మెగా వైద్య శిబిరంలో కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి**



జ్ఞానాపురం : ప్రస్తుతం ఈ సీజన్లో వర్షాలు ఎక్కువగా పడుతున్నందు వలన అంటు వ్యాధులతో పాటు, విషజ్వరాలు, మలేరియా, డెంగు, టైఫాయిడు, మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం వున్నందు వలన ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, నగరానికి చెందిన కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి విద్యార్థినులకు సూచించారు. బుధవారం స్థానిక జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ గర్ల్స హై-స్కూల్లో కళా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో కళా హాస్పిటల్‌కు చెందిన ప్రతిభావంతులైన వైద్య నిపుణులు పాల్గొని విద్యార్థినులకు వైద్య సేవలను అందజేశారు. ఈ శిబిరంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అందుకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 1000 మందికి పైచిలుకు విద్యార్థినిలు ( 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు) మరియు బోధన సిబ్బంది, బోధ నేతర సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ కళా హాస్పిటల్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతోందని, ఈ శిబిరాలకు ప్రజల వద్ద నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పోటీతత్వంతో కూడిన చదువు లోకంలో పడి ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కలిగించేందుకై ఈ వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. సెయింట్ జోసఫ్ గర్ల్స్ హై-స్కూల్లో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు ప్రిన్సిపాల్ సిస్టర్ పరిమళ సహాయ సహకారాలు అందించినందుకు స్కూలు యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హై-స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ పరిమళ మాట్లాడుతు స్కూల్ పిల్లల ఆరోగ్యం పట్ల కళా హాస్పిటల్ యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ ప్రశంసనీయమని ఆమె కళా హాస్పిటల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకట సాకేత్, డాక్టర్ గిరీష్, డాక్టర్ అర్చన, డాక్టర్ కుసుమ, డాక్టర్ మాధురి మరియు కళా హాస్పిటల్ సిబ్బంది, సెయింట్ జోసఫ్ హైస్కూల్ ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకే ఉద్యోగావకాశాలు కల్పించాలి

- జిఓఎంఎస్ 217 ప్రకారం మాత్రమే ఉద్యోగాలు భర్తీ చేయాలి
- ఏపీ ప్రొఫెషనల్ సోషల్ వర్కర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి రాంబాబు



కడప (డా. వైఎస్ఆర్ జిల్లా) : గ్రామ సచివాలయ ఉద్యోగ భర్తీ ప్రక్రియతో అర్హులకు మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ సోషల్ వర్కర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం దాసరి రాంబాబు మాట్లాడుతూ వార్డ్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీ ఉద్యోగాలకు సంబంధించి జిఓఎంఎస్ 217 ప్రకారం మాత్రమే ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. జిఓఎంఎస్ 217 ప్రకారం ఈ ఉద్యోగాలకు సోషల్ వర్క్, సోషియాలజీ, ఆంత్రోపాలజీలో డిగ్రీ పొందిన వారు మాత్రమే అర్హులని, మ్యాథ్స్ సైన్స్, కామర్స్ డిగ్రీ పొందిన వారు అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ విధంగా చేయకపోవడం వలన అర్హులు ఉద్యోగావాకాశాలను కోల్పోతున్నారని రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ విషయమై తగు చర్యలు తీసుకుని అభ్యర్థులకు పూర్తి న్యాయం జరిగే విధంగా చూడాలని దాసరి రాంబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పట్టాలెక్కనున్న 'ఉదయ్'

**విశాఖ నుంచి విజయవాడకు ప్రయాణం .. ఏసీ డబుల్ డెక్కర్ రైలు**

**కుషన్ సీట్లు, డిస్‌ప్లే స్క్రీన్లు .. ఛార్జి రూ. 535/-**






విశాఖపట్నం, : ప్రయాణికులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డబుల్ డెక్కర్ ఏసీ ఎక్స్‌ప్రెస్ రైలు 'ఉదయ్' నేడు అధికారికంగా ప్రారంభమౌతుంది. 27 నుంచి రెగ్యులర్ సర్వీసుగా నడవనుంది. రెండేళ్ల నుంచి ఎదురుచూస్తున్న ఉదయ్ ఎట్టకేలకు పట్టాలు ఎక్కనుంది. 22701/ 227 (222701/2272 సంగ్లను ఈ రైలుకు కేటాయించారు. వారంలో ఐదు రోజులపాటు నడు స్తుంది. రైల్వే సహాయ మంత్రి దీనిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రారంభం రోజున ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నంబరు (2701తో నడుస్తుంది. 27 నుంచి రెగ్యులర్ షెడ్యూల్ ప్రకారం నడుస్తుంది. విశాఖపట్నంలో ప్రతిరోజు ఉదయం 5.45 గంటలకు బయలుదేరి 11.15 గంటలకు విజయవాడ చేరుతుంది. తిరిగి సాయంత్రం 5.30 గంటలకు విజయవాడలో బయలుదేరి రాత్రి 11 గంటలకు విశాఖ వస్తుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు స్టేషన్లలో ఆగుతుంది. వారంలో ఆది, గురువారాలు తప్ప మిగిలిన ఐదు రోజులు నడుస్తుంది. మూడు కోచ్‌లలో డైనింగ్ టేబుల్ సౌకర్యం ఉంది. కోచ్‌లలో 104 సీట్లు చొప్పున ఉంటాయి. టికెట్ ధర రూ.535గా నిర్ణయించారు. రాష్ట్ర రాజధాని అమరావతికి వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారికి ఈ రైలు ఎంతో సౌకర్యవంతంగా వుంటుందని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి,

## రాయచోటికి హంద్రీనీవా నీటిని అందిస్తా

అనంతపురం : జలయజ్ఞాన్ని ప్రారంభించి హంద్రీనీవా ప్రాజెక్టును చేపట్టిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కదిరి ప్రాంతానికి హంద్రీనీవా ద్వారా పూర్తిస్థాయిలో డిసెంబర్‌లోగా నీరిస్తామని అన్నారు.






# తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



విశాఖ సిటీః బుధవారం సర్క్యూట్ హౌస్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలతో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. పత్రికా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వంపై కొంతమంది టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ప్రజా రంజకమైన పాలనను సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందజేస్తుంటే, పలువురు టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## పీవీ సింధుకు మరో షాక్..

ఇంచియోన్ (దక్షిణ కొరియా): ప్రతిష్టాత్మక ప్రపంచ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన భారత షట్లర్లు.. వరుసగా చైనా, కొరియా టోర్నీలలో మాత్రం తీవ్రంగా నిరాశపరుస్తున్నారు. తాజాగా కొరియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500టోర్నీలో ప్రపంచ చాంపియన్ భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధు అనూహ్య పరాజయం చవిచూసింది.

గతవారం చైనా ఓపెన్‌లో ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ఓడిన సింధు బుధవారం జరిగిన కొరియా ఓపెన్ తొలి మ్యాచ్‌లోనే ఓటమి చవిచూసింది. తొలి రౌండ్‌లో చైనా సంతతికి చెందిన అమెరికా క్రీడాకారిణి బీవెన్ జాంగ్‌పై 7-21, 24-22, 21-15 తేడాతో ఓడిపోయి ఇంటిబాట పట్టింది. ఇటీవలే జరిగిన ప్రపంచ చాంపియన్‌లో బీవెన్ జాంగ్‌పై సునాయసంగా గెలిచిన సింధు నేటి మ్యాచ్‌లో మాత్రం తడబడింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ చాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత సాయిప్రణీత్ కూడా కొరియా ఓపెన్‌లో ఇంటిదారి పట్టాడు. డెన్మార్క్‌కు చెందిన ఆంటోన్సెన్‌తో మ్యాచ్‌లో తొలి రౌండ్‌లో ఓడిపోయిన ప్రణీత్.. రెండో రౌండ్‌లో గాయపడ్డాడు.

దీంతో రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. దీంతా కొరియా ఓపెన్‌లో సింధు, సాయి ప్రణీత్‌ల ప్రయాణం ముగిసింది. ఇక మరో స్టార్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ పైనే ఆశలు ఉన్నాయి.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com